నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com

సంస్కృతి సంప్రదాయల సంరక్షణకు విద్యార్థులు కృషి చేయాలి

హెడ్ ప్రొ.దాసరి చెన్నప్ప



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు విద్యాతో పాటుగా దేశ, రాష్ట్ర, స్థానికంగా ఉన్న ప్రాంతల సాంస్కృతి సంప్ర దాయల సంరక్షణ కోసం కృషి చేయాలని ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళశాల కామర్స్ విభాగం హెడ్ ప్రొ.దాసరి చెన్నప్ప కోరారు. గురువారం కామర్స్ విభాగం విద్యార్థులు విభాగంలో ఘనంగా ట్రెడిషినల్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొ. చెన్నప్ప ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ జీవితంలో విద్యా, క్రీడలు, సాంస్కృతిక కార్య క్రమాలు, సామాజిక సేవాల్లో విద్యార్థులు రాణిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు ట్రెడిషినల్ దుస్తులు ధరించి వచ్చారు. సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ ప్రొ. గంగాధర్, విభాగం ప్రొపెసర్స్, పాల్గొన్నారు.

మన సంస్కృతీ సంప్రదాయాలు పిల్లలకు నేర్పించాలి

రెడ్ కాన్వెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య



నవతెలంగాణ-ముషీరాబాద్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాంనగర్ డివిజన్ బాకారంలోని రెడ్ కాన్వెంట్ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు వేసిన అందమైన, రంగవల్లికలతో పాఠశాల ఆవరణ మెరిమిట్లు గురిపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కనటం సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే నేర్పించా లన్నారు. హరిదాసు వేషంలో విద్యార్థులందరిని ఆకట్టుకున్నాడు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ కనటం రఘు, ఉపాధ్యాయులు అరుణ, కవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విదేశాలకు వెళ్లేందుకు నకిలీ సర్టిఫికెట్ కొనుగోలు

యువకుడి అరెస్టు, నకిలీ సర్టిఫికెట్ల స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

విదేశాలకు వెళ్లేందుకు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్‌ను కొనుగోలు చేసిన యువకుడిని ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి బీఎస్సీ నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, రికార్డులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్‌ఓటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మాన్‌ఘాట్‌లోని ఎంఆర్ఆర్ కాలనీకి చెందిన పులిపాటి మణికంఠ బీ-టెక్ ఇంజినీరింగ్ చదువును మధ్యలోనే ఆపేశాడు. ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లాలని అమెరికాలోని తన స్నేహితుడు జనార్దన్ సహాయం కోరాడు. అతని సూచనలతో సరూర్‌నగర్‌కు చెందిన నరేష్ అనే వ్యక్తిని సంప్రదించాడు. అతనికి రూ. 1.6లక్షలు చెల్లించిన జనార్థన్ మేఘాలయ షిల్లాంగ్‌లోని 'విలియం కేరీ విశ్వవిద్యాలయం'లో చదివినట్టు బీఎస్సీ డిగ్రీ నకిలీ సర్టిఫికెట్‌ను కొనుగోలు చేశాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్.. నిందితుడిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న నరేష్ కోసం గాలిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి



తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కాలకోట రామన్న

నవతెలంగాణ-ముషీరాబాద్

వివిధ రంగాలలో అసంఘటితంగా పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, వారికి ఇఎస్ఐ, పిఎఫ్ వర్తింపజేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో గురువారం జరిగింది. సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న, ఎన్వి శ్రీనన్న, విఆర్ శ్రీనన్నలు మాట్లాడుతూ హైదరాబాద్ నగర శివారులలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఇంటి పని కార్మికులు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్లు, అడ్డా కూలీలు, హెూటల్ కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. కార్మికుల పిల్లలు అందరికీ ఉచిత నిర్బంద విద్యతో పాటు మండలానికి ఒకటి చొప్పున బాల, బాలికలకు వేర్వేరుగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ కార్మిక సమాఖ్య అధ్యక్షురాలుగా సుజాత చిలుముల్లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకట సాయిలు, రేణుక, వర్కింగ్ ప్రెసిడెంట్ యాతాకుల ఈశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- నుమాయిష్‌లో ట్రాఫిక్ స్టాల్, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ స్టాల్‌లు ప్రారంభం
- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సైబర్ క్రైమ్ మోసగాళ్లపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో 83వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టాల్, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ స్టాళ్లను ఆయన గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరస్తులను పట్టుకోవడం, మహిళా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది పోలీస్ స్టాల్‌ను ఒక లక్ష ఇరవై వేల మంది సందర్శించారని, ఈ ఏడాది అత్యధికంగా సందర్శకులు సందర్శించేలా పోలీసులు సిబ్బంది ప్రచారం చేయాలని సూచించారు. నుమాయిష్ వచ్చే సందర్శకులకు ఎలాంటి అవరోధం కలగకుండా స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్ సిబ్బందిని నియమించామన్నారు. గతంలో నేను ట్రాఫిక్ విభాగంలో పనిచేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో స్పీడ్ గన్స్ ఇతర పరికరాల ద్వారా ట్రాఫిక్ ను ఎలా నియంత్రించవచ్చో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ స్టాల్ ఏర్పాటు చేసిన గోషామహల్ ట్రాఫిక్ టీటీఐ హరీష్‌ను అభినందించారు. అనంతరం పోలీస్ అధికారులతో కలిసి నుమాయిష్‌లో మినీ ట్రైన్ లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో నగర అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, సైబర్ క్రైమ్ అడిషనల్ కమిషనర్ ఎలవీ రంగనాథ్, ట్రాఫిక్ డీసీపీ ఎల్ సుబ్బారాయుడు, ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ శరత్ చంద్ర పవర్, అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ శంకర్, అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహరాజు, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వి సతేందర్, హనుమంతరావు, ట్రాఫిక్, షీ టీం, సైబర్ క్రైమ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట:

వరుసగా మూడవసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఎన్నిక కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయం లో నిర్వహించిన సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నాంపల్లి నియోజకవర్గంలో బీజేపీకి అత్యధిక స్థానాలు వచ్చేలా కృషి చేయాల ని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లా డుతూ పార్లమెంట్ ఎన్నికలలో సికింద్రాబాద్ నియోజక వర్గంలో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికునిలా కృషి చేయాలని గౌతమ్ రావు సూచించారు. ఈ సమావేశంలో నాయకులు సందీప్ సాయి, రాహుల్ చంద్ర, పవన్ కుమార్, సుమంత్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న పోరాటం భావితరాలకు చాటి చెప్పాలి

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వాతంత్ర పోరాటంలో వడ్డె ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 217 వ జయంతి వేడుకలలో వారు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానానికి వ్యతి రేకంగా పాల గారైన ఉయ్యాల నరసింహారెడ్డి ఉద్యమాన్ని లేవదీశారని తెలిపారు. అయితే ఈ ఉద్యమానికి ఓబన్న.. చిన్న , సన్నకారు ,మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి విరోచిత పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆశన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

వడ్డె ఓబన్న 217వ జయంత్యుత్సవాలలో పలువురు వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

బ్రిటీష్ పాలకులను పారదోలేందుకు తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న స్ఫూర్తితో వడ్డెరలు హక్కుల సాధనలో ముందుండాలని ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వడ్డర్ల ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వడ్డెర ఓబన్న 217వ జయంత్యుత్సవం గురువారం ఘనంగా జరిగింది. జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్, వడ్డెర ఫెడరేషన్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, ట్రస్టు చైర్మెన్ జెంపేటి సత్యనారాయణ రాజు, ఎత్తరి అంతయ్యలు హజరై మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి గుర్తింపు లేకుండా పోతోందని భయందోళన చెందుతున్న సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వడ్డె ఓబన్న జయంతోత్సవాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వడ్డెరలంతా వడ్డె ఓబన్న చేసిన పోరాటం నుంచి స్ఫూర్తి పొంది రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. సంఘాలుగా విడిపోకుండా, ఐకమత్యంగా ఉండాలన్నారు. ఐకమత్యంగా ఉండటం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకోవచ్చ న్నారు. ఓబన్న జయంతోత్సవానికి వడ్డెర సామాజిక వర్గంలోని అన్ని సంఘాలు హజరు కావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. సభా కార్యక్రమానికి ముందుగా వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. శివరాత్రి అయిల మల్లు, దుండగుల రాజ్య లక్ష్మీ ఎత్తరి మారయ్య, డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, ట్రస్ట్ డైరెక్టర్లు మక్కల వెంటేష్, వల్లెపు వెంకట్, శివ భూపతి, హనుమంత్, యాదయ్య, లింగయ్య, గుంజి నరసింహ రావు, పీట్ల శ్రధర్, వంటిపులి నాగరాజు, శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టీఎన్జీవోస్ జిల్లా ఉద్యోగుల క్రికెట్ పోటీలు



- ముజీబ్‌కి పలువురు ప్రముఖుల అభినందనలు
- విజేతలకు త్వరలో బహుమతుల ప్రదానం
- ఆటపోటీలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ స్పోర్ట్స్ మీట్ జిల్లా ఆట పోటీలు గురువారంతో ముగిశాయి. ఎట్టం సదానంద క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో కమర్షియల్ టాక్స్ జట్టుపై స్టాంప్స్ రిజిస్ట్రేషన్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నోడల్ డీఐజీ సైదిరెడ్డి, రంగారెడ్డి నోడల్ డీఐజీ ట్వింకిల్ జాన్, హైదరాబాద్ సౌత్ డిస్ట్రిక్ రిజిస్టర్ డీవీ ప్రసాద్, కమర్షియల్ టాక్స్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి దేవేందర్, కమర్షియల్ టాక్స్ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, కార్యదర్శి రహమత అలీ, తెలంగాణ సెక్రటేరియట్ ఫైనాన్స్ సెక్షన్ ఆఫీసర్ రంజిత్ ఈ ఆట పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు విధులతోపాటు ఉల్లాసమూ చాలా ముఖ్యమని, ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లా అధ్యక్షులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ట్వింకిల్ జాన్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ఫైనల్స్ గెలిచినందుకు చాలా సంతోషమని, గెలిచిన, ఓడిన క్రీడాకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. క్రీడాకారులకు త్వరలో బహుమతుల ప్రదానం ఉంటుందని ఆయన తెలిపారు. పురుషులకు కబడ్డీ, వాలీబాల్, క్యారం సింగిల్, డబుల్స్, టేబుల్ టెన్నిస్ సింగిల్, డబుల్స్, షటిల్ బ్యాట్మింటన్ సింగిల్, డబుల్స్, రన్నింగ్, జావిలిన్ త్రో, షార్ట్‌పుట్ ఆట పోటీలు నిర్వహించారు. మహిళలకు వాకింగ్, క్యారమ్స్ సింగిల్, డబుల్స్, షటిల్ సింగిల్, డబుల్స్, చెస్, రంగోలి సింగిల్ టెన్నికాయిట్, టగ్ ఆఫ్ వార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, సహ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు వరదరాజు, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, నరేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి సుజాత, గీత, ఖాలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి, మాజీ కార్యదర్శి ప్రభాకర్, మాజీ సభ్యులు జానకి, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాధమిక సభ్యులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు సంతోషాన్ని పెంచేవి పండుగలని పండగ వలన ప్రజలలో ఐకమత్యం పెరుగుతుందని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రేమ్ నగర్‌లోని హైమావతి పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీకి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. తెలుగు రాష్ట్రాలు జరుపుకునే అతిపెద్ద పండగ సంక్రాంతి పండగని సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వల్ల రాబోయే రోజులలో వాతావరణంలో వచ్చే మార్పులకు సిద్ధం కావాలని సంక్రాంతి పండగ సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతిగా రూ. వేయి, రెండో బహుమతులుగా రూ. 500ల చొప్పున పాల్గొన్న అందరికీ మెమొంటోల్లను విజయకుమార్ గౌడ్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు ముగ్గులంటే మరిచిపోతున్నారని ముగ్గుల సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించాలన్న ఉద్దేశంతోనే ఈ పోటీ నిర్వహించామని తెలిపారు. తర్వాత సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న పిల్లలకి భోగి పండ్ల కార్యక్రమం నిర్వహించారు. గంగిరెద్దులు ,హరి దాసులు, గోదాదేవి మొదలైన వేషాలతో చేసినటువంటి సాంస్కృతి కార్యక్రమాలు తల్లిదండ్రులను విద్యార్థులను అలరించాయి .అదేవిధంగా 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పతంగిల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ హైమావతి, వైస్ ప్రిన్సిపల్ సబితా రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడి గూడ ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో విద్యార్థులు సాంప్రదాయం పల్లెటూరి వాతావరణం కండ్లకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, హేమ, సుభాషిని ప్రసన్న, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

రిసోర్స్ పర్సన్స్ అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకోవాలి



హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రిసోర్స్ పర్సన్స్ వారి అనుభవాన్ని తమ పరిధిలోని ఉపాధ్యాయులకు తెలియజేసినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని రిసోర్స్ పర్సన్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పదో తరగతి పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లెక్కలు, సైన్స్‌లలో ఎక్కువ శాతం ఫలితాలు సాధించడానికి మీరందరూ శ్రద్ధ వహించి కషి చేయాలని సూచించారు. మనకు తక్కువ సమయం ఉన్నప్పటికీ మంచి ఫలితాలు సాధించాలంటే ప్రత్యేక తరగతులు లెక్కలు, సైన్సులపై ఎక్కువ నిర్వహించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు వెనకబడిన విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రత్యేక తరగతుల్లో కూడా లెక్కలు, సైన్స్‌ల పైనే దష్టి కేంద్రీకరించాలని అన్నారు. సమస్య ఎక్కడైతే ఉంటుందో అక్కడే పరిష్కారం మార్గం కూడా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రతీ చాప్టర్‌లో కొన్ని ప్రశ్నలను గుర్తించి వాటికి సమాధానాలు చెప్పగలిగి వాటపై కేంద్రీకరిస్తే ఫలితం ఉంటుందన్నారు. ప్రతి చాప్టర్‌లో మీరు గుర్తించిన విషయాలపై ప్రధానో పాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తే వాటిని పిల్లలకు బోధిస్తారని.. వారికి మీరు గైడ్ చేస్తూ అండగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయ ని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే డీఈఓకు గాని తనకు గాని తెలియజేస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు. ప్రశ్నాపత్రాలను చూసి ఏ చాప్టర్‌లో ఎక్కువ ప్రశ్నలు వస్తాయో మీరు తెలుసుకొని వాటిపై శిక్షణ ఇస్తే ఫలితం ఉంటుందని తెలిపారు. మీకు ఉన్న అనుభవంతో మెలకువలు చెప్తే బాగా రాస్తారని అన్నారు. మీరు ఉపాధ్యాయులకు ఎలా బోధించాలనే విషయాలపై వారికి తెలియజేసినప్పుడు వారు దానిని అనుసరిస్తారని తెలిపారు. విద్యార్థులకు స్లిప్ టెస్టులు ఎక్కువగా పెట్టి వాటిని రివిజన్ చేయించాలని.. అప్పుడే వారు మర్చిపోరన్నారు. అందరూ పట్టుదలతో పనిచేసి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, రిసోర్స్ పర్సన్స్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ యువ నాయకుడు వినోద్ కుమార్ తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సివరేజీ పనుల పరిశీలన

నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండీ డబుల్ బెడ్ రూం ప్రాంతం నుండి జోషి కాంపౌండ్ వరకు జరుగు సీవరేజీ మొదలైన పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. సీతఫలమండి మెయిన్ రోడ్డు వైపుగా ఈ సీవరేజీ లైన్ పనులు జరుగుతున్న సందర్భంగా ఆ పనులను సీఆర్ఎంపీ అధికారులతో కలిసి ఆమె పరిశీలిం చారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా చర్యలు చేపట్టి పనులు చేపట్టాలని సూచించారు. త్వరలోనే ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్ సామల హేమ కలిసి ఈ పనులను ప్రారంభం చేస్తారని ఆమె తెలిపారు.

నేటి నుంచి మల్లన్న జాతర మహెూత్సవం

దేవాలయ ట్రస్ట్ మేనేజర్ నల్లవెల్లి అంజిరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ బాకారం భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి (మల్లన్న) జాతర మహెూత్సవం నేటి నుంచి ఈ నెల 16 వరకూ కొనసాగుతాయని దేవాలయం ట్రస్ట్ మేనేజర్ నల్లవెల్లి అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాకారం మల్లన్న దేవాలయంలో గురువారం కార్యక్రమాల బ్రోచర న్ను మాజీ చైర్‌పర్సన్ నల్లవెల్లి ఊర్మిళా అంజిరెడ్డి, నల్లవెల్లి మల్లిఖార్జున్ రెడ్డితో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ అత్యంత ప్రాధాన్యత కలిగిన బాకారం మల్లన్న జాతర పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ శుక్రవారం ఉదయం దృష్టి కుంభము, 13న స్వామివారి అలంకరణ, 14న స్వామి వారికి పంచామృత అభిషేకములు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, స్వామి వారికి పాలు పట్టుట, ఎదుర్కోలు జరుగుతోందన్నారు. అనంతరం ఆలయం వెనుక నుంచి సాగర్లాల్ ఆసుపత్రి, భరణి ఆయిల్స్, కుమ్మరి సంఘం, వెస్లీ చర్చి మీదుగా కట్టెల మండి గల్లీ, గాంధీనగర్, కేర్ ఆసుపత్రి మీదుగా గంగతెప్ప ఊరేగింపు ఉంటుందన్నారు. 15వ తేదీన వివిధ పూజా కార్యక్ర మాలతో పాటు ఉదయంగం. 8 నుంచి 10గంటలకు, శ్రీ మల్లిఖార్జున స్వామికి బలిజ మేడాలమ్మ గొల్ల కేతమ్మ అమ్మ వార్లతో కళ్యాణం ఘనంగా జరుగుతోందన్నారు. ఆ తర్వాత అగ్ని గుండాలు వెలిగించుట, అగ్ని గుండాల ప్రవేశం, ఇందిరానగర్లో లోని ఈదమ్మ, పోచమ్మ దేవాలయానికి బోనాలు సమర్పణ ఉంటుందన్నారు. 16న మధ్యాహ్నం దేవాల యంలో రాంపురం రాజనర్సింగ్ రావు, ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ నల్లవెల్లి అంజిరెడ్డి, ఆలయ పూజారి కె. మధు సూధన చారి, సురేష్ కుమార్, వైపి రాజు, రామానందా రెడ్డి, రవీందర్, ఎం. యాదగిరి, సూర్య ప్రకాష్ ముదిరాజ్ సురేందర్ రెడ్డి, సైంటిస్ట్ నందు, మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజాం కళాశాల సోషియాలజీ డిపార్టుమెంట్ హెడ్‌గా డా.తిరుపతి



నవతెలంగాణ-ఓయూ
నిజాం కళాశాల సోషియాలజీ డిపార్టుంట్ (హెడ్) గా అధిపతిగా గురువారం అసిస్టెంట్ ప్రొఫెసర్(సీ) తిరుపతికి ప్రిన్సిపాల్ ప్రొ.భీమా నాయక్ నియా మక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నియామక తిరుపతికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

సౌత్‌జోన్ బాలికల సాఫ్ట్‌బాల్ జట్టుకు ప్రవళిక ఎంపిక

అభినందించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ
సితాఫలమండీకి చెందిన సాఫ్ట్ బాల్ యువ క్రిడాకారిని సీ.హెచ్. ప్రవళిక సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ బాలికల ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12 వ తేదీ నుంచి జనగాంలో వివిధ దక్షినాది రాష్ట్రాలకు చెందిన సాఫ్ట్‌బాల్ క్రీడాకరులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం స్పోర్ట్స్ కోటాలో పంజాబ్‌లోని లవ్లీ యూనివ ర్సిటీలో ఆమె విద్యాభాసం సాగిస్తూ అంత ర్జాతీయ స్థా యి పోటీల్లో పాల్గొనన్నుట్లు తెలిపారు. ఎమ్మెల్యేను పద్మారావు గౌడ్ పవళీకను అభినందిం చారు. క్రీడలో పాల్గొ ని విజయం సాధించి తెలంగాణా రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

అట్టహాసంగా సీఎంఆర్ పాఠశాల వార్షికోత్సవం

- హాజరైన మల్కాజిగిరి శాసనసభ్యులు రాజశేఖర్
- పాఠశాల ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్
బోయినపల్లి డివిజన్‌లో సీఎం ఆర్ పాఠశాల 24వ వార్షికోత్సవాన్ని మల్లారెడ్డిగార్డెన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ నియోజకవర్గ శాసన సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని విద్యా సంస్థ కార్యదర్శి సీహెచ్ గోపాల్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమలలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు పిలలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమ శిక్షణతో ఉండాలని, అప్పుడే విద్యా ర్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. విద్య నేర్పే ఉపాధ్యాయులకు, అటు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టే విధంగా మంచి నడవడిక ఉండాల న్నారు. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిని అభినందించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వారు తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ 6వ వర్డ్ సభ్యుడు పాండు యాదవ్, పాటశాల డైరెక్టర్ ఎస్కేరెడ్డి, ప్రిసిపల్ నాగేశ్వరిలతోపాటు విద్యార్థుల తల్లి దండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గున్నారు.

మూడు షిఫ్ట్‌లలో అభయహస్తం డేటా నమోదు

- ముమ్మరంగా రాత్రి, పగలు డేటాను నమోదు చేస్తున్న ఆపరేటర్స్
- సికింద్రాబాద్ సర్కిల్‌లో ఇప్పటి వరకు 31 వేల దరఖాస్తుల నమోదు
- శనివారం వరకు పూర్తి చేసేందుకు సన్నాహాలు







నవతెలంగాణ-ఓయూ
సికింద్రాబాద్ సర్కిల్(29), పరిధిలో 5డివిజన్స్ పరిధిలో గత ఆదివారం నుండి అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ డేటా ఎంట్ర కార్యక్రమం రాత్రి,పగలు ముమ్మరంగా సాగుతుంది. సికిం ద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఒక్క బౌద్ధనగర్‌కు సంబంధించిన దరఖాస్తులు సికింద్రాబాద్ డీసీ కార్యక్రమంలో నమోదు చేయగా, తార్నాక, అడ్డగుట్ట,మెట్టుగూడా,సీతాఫల్‌మండి డివిజన్లకు సంబంధిం చిన ఆయా వార్డు కార్యాలయల్లో డేటా ఆపరేటర్లు దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

మూడు షిఫ్ట్‌లతో దరఖాస్తుల నమోదు
డివిజన్ పరిధి 5వ వార్డ్‌లో ఉదయం 6 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యా హ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు, రాత్రి 10 గంటల నుంచి నెక్స్ డే ఉదయం 6 గంటల వరకు ఇలా మూడు షిఫ్ట్‌లలో షిఫ్ట్‌కు 90మంది చొప్పున డేటా ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో డేటా నమోదు చేస్తున్నారు. ఒకొక్క వార్డ్ కార్యాలయం వద్ద ఒకొక్క ఆఫీసర్‌ను సూపర్ వైజర్లను నియ మిం చి వారికి 6 మంది అసిస్టెంట్స్‌లు నియమించి మొత్తం ఎంట్రీ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నారు. ఒకొక్క షిఫ్ట్‌లో ఒక్క డేటా ఆప రేటర్ సుమారు 60 నుండి 80 దరఖా స్తులు ఎంట్రీ చేస్తున్నట్లు తెలిసింది. ఇక సికింద్రాబాద్ డీసీ ఎస్. సూదర్శన్ అన్ని వార్డ్‌లలో పర్యవేక్షణ చేస్తూ ఇటు అధికారులను అటు డేటా ఆపరేటర్స్ అప్ర మత్తంగా చేస్తున్నారు. నమోదు చేసే క్రమంలో దరఖాస్తుదారుల సమాచారాన్ని మిస్ కాకుండా, పేర్లులాలో ఎలాంటి తప్పులు రాకు ండా ఫోన్, ఆధార్ కార్డ్ నెంబర్లు, పుట్టిన రోజు నమోదు చేసే సమ యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

ఇప్పటి వరకు 31 వేల దరఖాస్తుల నమోదు
గత ఐదు రోజుల్లో ఇప్పటి వరకు 31 వేల 230 వరకు అభయహస్తం దరఖాస్తులు ఆన్ లైన్‌లో నమోదు చేసినట్లు వారు తెలిపారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో 61, 870 అభయ హస్తం దరఖాస్తులు రాగ, ఇతర దరఖాస్తులు 21,314 దరఖా స్తులు వచ్చినట్లు సమాచారం రానున్న శనివారం వరకు డేటా నమోదులు పూర్తి చేసేందుకు ముమ్మరంగా ప్రయ త్నాలు అధికారులు చేస్తున్నారు. ఇక కొన్ని సమయాల్లో నమోదుకు సర్వార్స్ సర్వర్లు మొరాయిస్తున్నట్లు సమాచారం.

ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్
అమావాస్య రోజును పురస్కరించుకొని కంటోన్మెంట్ పరిధిలోని పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం బాపూజీనగర్ నల్ల పోచమ్మ ఆలయం, ఆరో వార్డులోని కట్ట మైసమ్మ ఆలయంలో మాజీ ఉపాధ్యక్షుడ జం పన్న ప్రతాప్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అన్న దాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్యని పురస్కరించుకొని అమ్మవారికి ప్రసాదాలు. భక్తులకు అన్నదానం చేయడం సంతోషాన్నిస్తుందని, అందుకు ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యులను అభినందిస్తు న్నామన్నారు. దైవకార్యంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, రామారావు, ప్రేమ్‌కుమార్ ముది రాజ్, అజిత్ కళ్యాణ్, నర సింహ, జాజుల క్రాంతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన షేక్‌పేట డివిజన్ నాయకులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్
షేక్‌పెట్ డివిజన్ ద్వారకానగర్ కాలనీ సభ్యులు జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్‌ను ఆయన ఆఫీస్‌లో మర్యా దపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. కాలనీలో పర్యటించి వారు పడుతున్న ఇబ్బ ందులను, పలు సమస్యలను తెలుసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ , శ్రీనివాస్, సాయిగౌడ్, రామకృష్ణ, కార్తీక్, వివేక్, శ్రీనివాస్, బాబు, నిఖిల్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని పర్యటన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ అమీర్‌పేట
పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరిబస్తీలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పర్యవేక్షించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరి బస్తీకి మంజూరైన వాటర్, డ్రయినేజీ పనులు త్వంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తయితేనే రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. చేపట్టిన పనులలో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేసినట్లు, ఎన్నికల ప్రక్రియ పూర్తయి నందున వీలైనంత త్వరగా పెండింగ్ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఇందిర, డీఈ మోహన్, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, ఏఎంఓహెచ్ డాక్టర్ ప్రవీణ, స్ట్రీట్ లైట్స్ డీఈ కిరణ్మయి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, టిల్లు, గోపిలాల్ చౌహాన్, హరిసింగ్, ఉత్తమ్ కుమార్, గులాబ్ సింగ్, సుమిత్ సింగ్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించండి : కార్పొరేటర్ చీర సుచిత్ర



నవతెలంగాణ-బేగంపేట్
రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరిచాలని బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను స్థానిక బీజేపీ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు గురువారం ఆమె డిప్యూటీ కమిషనర్‌ను కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని పారిశుధ్య కార్మికులు అర కొరగా విధులకు హాజరైతున్నారని, అలాగే స్వచ్ఛ ఆటోలు కూడా సరిగ్గా తిరగడం లేదన్నారు.వీధిలైట్లు కూడా 50శాతానికి పైగా వెలగడం లేదన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ కూడా నిర్వహణ సరిగ్గా లేక స్థానికులు తీవ్ర ఇబ్బం దు లు పడుతున్నారన్నారు. జీరా, మెక్లోన్ గూడా ప్రాంతంలో పార్కు డెవలప్‌మెంట్ చాలా రోజుల క్రితం ప్రారంభమైందని, ఇప్పటి కూడా పూర్తి కాలేదని చెప్పారు. గత రెండు సంవత్సరాల క్రితం సాంక్షన్ ఐన డెవలప్‌మెంట్ వర్కులను కూడా ఇంతవరకు ప్రారంభించలేదని ఆమె అన్నారు. వీటితోపాటు వివిధ ప్రజా సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ లిఖిత పూర్వకంగా కోరారు.

హిట్ అండ్ రన్ కేసులలో 106(1)(2)లను ఉపసంహరించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.అజయ్‌బాబు



నవతెలంగాణ-బేగంపేట్
కేంద్ర ప్రభుత్వం భారత న్యాయ సంహితలో పేర్కొన్న106 (1)(2)లు డ్రైవర్ల జీవితం జైలుపాలు, ఆదాయాలు ఖజానపాలు చేసేలా వున్నాయని, వీటిని ఉపసంహరించకపోతే పార్ల మెంట్ ఎలక్షన్స్‌లో సెంట్రల్ గవర్నమెంట్‌కి తగిన బుద్ధి చెబుతారని సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కె.అజయబాబు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా జనవరి 10 నుండి 14 వరకు జరుగు తున్న సమ్మెలో భాగంగా ట్రాన్స్ పోర్టు కార్మికులు గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్‌సిటీ కమిటీ ఆధ్వర్యంలో రాణిగంజ్ రామాలయం సిగ్నల్స్ వద్ద డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. ధర్నాలో అజయ్‌బాబు మాట్లాడుతూ' కేంద్ర ప్రభుత్వం గత నెలలో లోక్‌సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాచే ప్రవేశపెట్టబడిన భారత్ న్యాయ సంహితన్ హిట్అండ్‌రన్ కేసులలో 106(1)(2)లలో యాక్సిడెంట్ అయిన సందర్భంగా డ్రైవర్‌స్పాట్‌లో ఉండి పోలీసులు కంప్లైంట్ ఇచ్చి బాధితునికి వైద్య అయితే రెండు నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష అలా కాకుండా ఘటనలో లేకుండా పోయి పరారైతే ఆ డ్రైవర్‌కు 10 సంవత్సరాలు జైలు శిక్ష7లక్షల నుండి10 లక్షల వరకు జరిమానా విధించారు. దీని వలన డ్రైవర్లకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా యాక్సిడెంట్లకు దోషిగా చేసే పరిస్థితి వచ్చిందని ఈ చట్టం అమలు అయితే తమ జీవితాలు జైలు పాలు అయ్యేదానికి అవకాశాలు ఉన్నాయని డ్రైవర్స్ ఆందోళన చెందు తున్నారన్నారు. ప్రజలు ఆవేశ కావేశాలకులోనై డ్రైవర్‌ని తప్పు పట్టడం కొట్టడం హింసిం చడం చేస్తున్నారు. అందువల్ల డ్రైవర్లు భయపడి అక్కడ నుంచి పరారవుతున్నట్లు తెలిపారు. ఆ పరిస్థితిలో డ్రైవర్స్ పైన దాడి చేసే వారిపై కూడా యిదే విధంగా కేసులు,జైలుశిక్షలు ఉండేలా చేస్తే డ్రైవర్లు అక్కడినుంచి ఎస్కేప్ అవ్వాలన్న ఆలోచన రాదన్నారు. అలాగే అసలు యాక్సి డెం ట్స్ జరగడానికి కారణలేమిటో పరిశీలించకుండా డ్రైవర్స్‌ని అందుకు బాధ్యుల్ని చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రోడ్ల వ్యవస్థ మెయింటినెన్స్ సరిగా లేకపోవడం, ట్రాఫిక్ సిస్టం సరిగా మెయింటైన్ చేయకపోవడం, సిగ్నల్ వ్యవస్థ సరిగా లేకపోవడం 90శాతం కారణ మని, వాటిని సరి చేయడం మానుకొని డ్రైవర్లను వేధించడం సబబు కాదని విమర్శించారు. తక్షణమే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకొని డ్రైవర్లకు అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఆర్టీ డబ్ల్యు ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ సెంటర్ సిటీ అధ్యక్షులు ఎండీ ఆసిఫ్, కలీం, ముఖేష్, సాబీర్, మజీద్, వహీద్, అబ్బాస్ అలీ, ఇర్ఫాన్, ఇమ్రాన్ ఆర్బాసాన్,మోసిన్, కోటి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

- విద్యుత్ ఏడీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెహిదీపట్నం
విద్యుత్ మెయింటెనెన్స్ పనుల వల్ల శుక్రవారం ఆసిఫ్ నగర్ మిలటరీ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని గోల్కొండ విద్యుత్ ఏడి వెంకటేశం తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని ప్రజలు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మర్రి చెన్నారెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని సీఎంకు ఆహ్వానం



నవతెలంగాణ-బేగంపేట్
కేంద్ర మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండుసార్లు ముఖ్యమంత్రి, వివిధ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన స్వర్గీయ డాక్టర్‌మర్రిచెన్నారెడ్డి 105వ జయంతిని నిర్వహిస్తున్నట్లు డా.మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మెంబర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఇందిరా పార్క్ రాక్‌గార్డెన్ లో ఆయన సమాధివద్ద 13న నిర్వహించే జయంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొనాలని మెమోరియల్ ట్రస్ట్ మెంబర్ మర్రి పురురవరెడ్డి గురువారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలసి ఆహ్వానించారు.

క్లబ్ సభ్యులకు మరింత ఆహ్లాదాన్ని పంచుతాం



- కంట్రీ క్లబ్ చైర్మెన్ రాజీవ్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్
క్లబ్ సభ్యులకు మరింత ఆహ్లాదాన్ని పంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కంట్రీ క్లబ్ చైర్మన్ రాజీ వ్‌రెడ్డి అన్నారు. గురువారం బేగంపేట కంట్రీక్లబ్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో నూతనంగా ప్రవేశ పెట్టనున్న వీఐపీ ఇంటర్నేషనల్ కార్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంక్రాంతిని పురస్కరించుకొని ఈ ప్రత్యేక ఆఫర్‌తో కూడిన కార్డును అందు బాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ఈ కార్డు పొందిన సభ్యులు దేశ, విదేశాలలోని తాము అందిస్తున్న సేవలను ప్రత్యేక రాయితీతో పొంద వచ్చన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ
వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములులను హైకోర్టుకు కేటాయించొద్దని జీవో నెంబర్ 55ను గవర్నమెంట్ వెంటనే వెనక్కి తీసుకోవాలని గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏబీవీపీ యూనివర్సిటీ కార్యదర్శి బట్టు పరశురామ్ ఆధ్వర్యంలో ఉద్యానవన యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయి ంచడంపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆల్‌స్టేట్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్, స్టేట్ జాయింట్ సెక్రటరీ విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృధ్వీతేజ మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయమని, ఈ వ్యవ సా య విశ్వ విద్యాలయం సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిశోధనలు, పరిణామాలు జరు గుతున్న ప్రదేశం, కాబట్టి ఈ జీఓ55ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. నగరం నడిబొడ్డున ఉన్న ఈ భూమి వేలాది మంది వ్యక్తులకు జీవితాలను అందిస్తుందని, ఈ వృక్షజాలం, జంతుజాలం ఈ ప్రాంతానికి ఆకర్షణ అని, దీన్ని సంరక్షించి కాపాడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ విద్యార్థి వ్యతిరేక, ప్రకృతి వ్యతిరేక, తెలంగాణ వ్యతి రేక చర్యకు వ్యతిరేకంగా ఏబీవీపీ రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని విధాలుగా పోరాడుతుందని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ కమల్ సురేష్ అలివేలు రాజు స్టేట్స్ శ్రావిష్కార్ కన్వీనర్ తోట శ్రీనివాస్ నాయకులు వికాస్, గణేష్ ,వెంకటేష్, హరి ప్రసాద్, ధృహన్, కోటేశ్వర్, శివ శంకర్, వెంకటేష్, రోహిత్ రోహన్ సాధ్విక్ , అర్జున్, హరీష్ పాల్గొన్నారు.

'ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి'



నవతెలంగాణ-బంజారాహిల్స్
1969 తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సమితి అధ్యక్షుడు మాజీ మంత్రి మేచినేని కిషన్‌రావు డిమాండ్ చేశారు. ఇందుకోసం చట్టబద్ధమైన కమిటీని వేయాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 250 గజాల ఇంటి స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చిం దని, అందుకు సంబంధించిన నియ మ నిబంధనలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉద్యమకారులు దాదా పు 75శాతం మంది మృతి చెందారని, ఉన్న వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకొని ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు, చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని, ఉద్యమ కారు లందరికి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు.1969 ఉద్యమ కారుల చరిత్రను భావితరాలకు తెలి యజేసేలా 100 ఎకరాల స్థలాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కేటాయించి స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఈ దిశగా అడుగులు వేయాలని, అధికారిక కమిటీని వేసి అందులో ఉద్యమకారులకు అవకాశం కల్పించి న్యాయం చేసేందుకు కృషి చేయాలని కోరా రు. ఉద్యమ సమితి సెక్రటరీ జనరల్ దుశర్ల సుదర్శన్‌రావు మాటాడుతూ తొలి ఉద్యమకారుల స్ఫూర్తితోనే మలి ఉద్య మం సాధ్యమవడంతోపాటు రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఉద్యమ కారుల డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమ సమితి నేతలు ప్రొఫెసర్ ఉపేందర్ రెడ్డి, మంకాల రాజిరెడ్డి, వనం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జాతిపిత ఏం కాదు

టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

నవతెలంగాణ-ఓయూ
కేసీఆర్ జాతిపిత కాదనీ రాష్టానికి మాజీ ముఖ్య మంత్రి మాత్రమే అని ఓయూ విద్యార్థి నేత టీపీసీసీ అధి కార ప్రతినిధి చనగాని దయాకర్ ఓయూలో విమర్శించారు. ఓయూ కొందరు బజనబ్యాచ్ కొత్తకొత్త పేర్లు పెట్టొద్దని హితవవు పలికారు. మరొసారి జాతి పిత మహా త్మా అని పేరుపెట్టొద్దని కోరారు.10 ఏండ్ల పాలనలో ఓయుకి ఒక్క రూపాయి ఇవ్వకుండా ద్రోహం చేశారని అలాంటి వ్యక్తికి ఇక్కడ స్థానం లేదని ఓయూలో టోర్న మెంట్‌పెరిట పెట్టేంత గొప్పవారు కాదన్నారు.

ఇంజినీరింగ్ ఛీఫ్‌తో సీతాఫల్‌మండి కార్పొరేటర్ భేటీ



నవతెలంగాణ-ఓయూ
పలు అభివృద్ధి పనులపై గురువారం ఇంజనీర్ చీఫ్ జియాఉద్దీన్‌ని సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ అయిన కార్యాలయంలో కలిశారు. హేమ సీతాఫలమండి డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈఎన్సీ జియా ఉద్దీన్, ఎస్ ఈ అనిల్ రాజ్‌తో సమావేశమయ్యారు. అ డివిజన్‌కి సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

వైద్యం కోసం ఆర్థికసాయం



వతెలంగాణ-ఓయూ
మెట్టుగూడలోని ఆలుగడ్డ బావి ప్రాంతానికి చిందిన ఉమామహేశ్వర్‌రావు అనారోగ్యంతో మ బాధపడుతూ సితాఫలమండీలోని ఎమ్మెల్యే కార్యాల యాన్ని తగిన సాయం కోసం ఆశ్రయిం చాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆయనకు రూ.లక్ష రూపాయల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఎల్ ఓసీ పత్రాన్ని ఆయన చికిత్స నిమిత్తం అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లా డుతూ ప్రజలు తమ సమస్యలకు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com



ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు తీసుకెళ్తున్న చాదర్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారి వెంట మైనార్టీ నాయకులు,చర్లపల్లి డివిజన్ నాయకులు ఉన్నారు.
నవతెలంగాణ-కాప్రా

హరిణిని అభినందించిన బొంతు రామ్మోహన్



నవతెలంగాణ-కాప్రా
బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ నాయకుడు రాజుగౌడ్ కుమార్తె హరిణి పై చదువుల నిమిత్తం అమెరికాలోని ఓ ప్రముఖ యూనివర్సిటీలో సీటు సాధించింది. గురువారం హరిణి నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. చదువులో ఉన్నతంగా రాణించి, భవిష్యత్ లో గొప్ప స్థాయిలో చేరుకోవాలని వారు హరిణికి సూచించారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

- అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- అధికారులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో
జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం సరిగ్గా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిం చి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, సంబంధితశాఖ అధికారులతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మహిళా, శిశుసంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులను కలెక్టర్ పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో డే కేర్ సెంటర్ల నిర్వహణ, సెక్టార్ల వారీగా వివరాలు, ఎక్కడైనా కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు అవసరమున్నాయనే వివరాలను జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డితో పాటు సంబంధిత సీడీపీవోలు, సూపర్‌వైజర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికీ అన్ని రకాల సదుపాయాలు అందించేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, అంగన్‌వాడీ టీచర్లపై ఉందన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు ఎలా నడుస్తున్నాయి? ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను కలెక్టర్ ఆయా సూపర్‌వైజర్లను ప్రత్యేకంగా అడిగారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నూనె, పప్పులు, పాలు, కోడిగుడ్లు తదితరాలు ఎంత స్టాక్ ఉంది? బరువు తక్కువ ఉన్న వారి వివరాలతో పాటు బాలామృతం అందజేస్తున్నారా? అనే వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ విషయంలో అధికారులు చేపట్టాల్సిన చర్యల గురించి సూచించారు. జిల్లాలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఇతర కేంద్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సూపర్‌వైజర్లు, సీడీపీవోలు ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలకు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలనలు, తనిఖీలు చేపట్టాలని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు విధిగా సమయపాలన పాటించాలన్నారు. రిజిస్టర్లు, ఆన్‌లైన్‌లో వివరాలను ఏరోజుకారోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) కృష్ణారెడ్డి, జిల్లాలోని ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-కాప్రా
మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలోని శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక తొలిసారిగా ఆలయ సందర్శనకు రావడంతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాయిబాబా ఆలయంతో తన కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. తన సోదరుడు బండారి రాజిరెడ్డి చొరవతోనే ఆలయానికి సంబంధించి ఆలోచన సాకారమైందని తెలిపారు. ఈ ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, జంపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా
మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ ఇంద్రానగర్ కాలనీ ఫేజ్-2 వెల్ఫేర్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీకి సంబంధించి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్ప కుండా పరిష్కారం చేస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తా నన్నారు. అనంతరం ఇంద్రానగర్ కాలనీ ఫేజ్-2 వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సెక్రటరీ కాశీ, రంగారెడ్డి, ఆర్.కె.రెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మీ, శోభాగౌడ్, విజయారెడ్డి, అలీముద్దీన్, శ్రీధర్ రెడ్డి, జగన్, స్వాతి, సతీష్, జనార్ధన్, బాబూరావు, ఉమామహేశ్వరరావు, పరశురామ్, నరేష్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థం



- పట్టింపులేని పాలకులు..
- మాజీ కార్పొరేటర్ చొరవతో స్పందించిన అధికారులు

నవతెలంగాణ-ఉప్పల్
రామంతాపూర్‌లో డ్రైయినేజీ వ్యవస్థ పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో ప్రజల పాలిట శాపంగా మారింది. దీంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. నిత్యం మురుగుతో దుర్వాసన భరించలేక ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. అయినా రామంతాపూర్ డివిజన్‌లో పారుతున్న మురుగును పట్టించుకునే నాథుడే కరువాయ్యారు. తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఇంధిరానగర్ కాలనీవాసులు వాపోతున్నారు.

మాజీ కార్పొరేటర్ చొరవతో డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

రామంతాపూర్ డివిజన్‌లోని ప్రజలు సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న డ్రయినేజీ సమస్యను జలమండలి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జోత్స్న మాట్లాడుతూ .. ఇందిరానగర్ ప్రజలు డ్రయినేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని కోరారు. స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. డ్రయినేజీకి పెద్ద పైపులైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని పాల కులను, అధికారులను, ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సంపత్ రావు, ఆలే రమేష్, మున్న పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఫొటోతో పతంగుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా
సంక్రాంతి సంబురాలు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. హెచ్‌బీ కాలనీ డివిజన్ తిరుమలానగర్ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ పరిధిలో పిల్లల కోసం రేవంత్‌రెడ్డి ఫొటోతో ప్రత్యేకంగా చేసిన పతంగులను ఎన్ఎస్‌యూఐ ఉప్పల్ అధ్యక్షులు కిషోర్ తయారు చేయించారు. వీటిని మందముల పరమేశ్వర్‌రెడ్డి తిరుమలానగర్ కాలనీలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సీతారాంరెడ్డి, అంజయ్య , వెంకట్ రెడ్డి, రాజేష్, విఠల్ నాయక్, లింగం, మల్లికార్జున్, నవీన్, ఉదయ్, జెమినీ, ఆకాష్, మహేష్, సమ్మయ్య, రాజయ్య, మల్లేష్, యాకుబ్, అఖిల్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను తొలగించాలని వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కాప్రా
కాప్రా డివిజన్‌లోని ఆదిత్య నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్‌ను వెంటనే తొలగించాలని ఆదిత్యనగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు నారెడ్డి సంజీవరెడ్డి, రామాచారిలు కాప్రా తహశీల్దార్, డిప్యూటీ కమిషనర్లకు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, వ్యాపార నిమిత్తం మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సురేష్, కోలరాజు రవి, వినాయక్ వెంకటేష్, వీందర్ రెడ్డి, రఫీక్, సాంబశివరావు, సిద్ధేశ్వరరావు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

సత్యనారాయణ కాలనీలో.. ముగ్గుల పోటీలు



- విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-కీసర
సంక్రాంతి పండుగ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల్లో ఉన్న ప్రతిభ వెలికితీయడానికి రంగోలి ముగ్గులు ఉపయోగ పడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్, యువ నాయకుడు కౌకుట్ల రాహుల్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా
కాప్రా పరిధిలోని నాచారం డీసీబీ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గురువారం సరస్వతీ నగర్ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్‌శేఖర్, మేనేజర్ విజయ సారథి, కాలనీ అధ్యక్షులు వనం జయరాజ్, నాగభూషణం, హనుమంతరావు, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, విఠల్ యాదవ్, నరసింహ, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

వివేకానంద విద్యాపీఠ్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ ఉప్పల్
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివేకానంద విద్యాపీఠ్ స్కూల్‌లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన గంగ్గిరేద్దు విన్యాసాలు అలరించాయి. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఉష, హెడ్ మాస్టర్ సుధాకర్ విద్యార్థులనుకు భోగి పళ్ల పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ఎం.స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఎంఆర్ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-హైదరాబాద్
చెంగిచెర్లలోని బీఎంఆర్ఎస్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులతో రంగువల్లులు గంగిరేద్దు, హరిదాసు విన్యాసాలు, భోగి మంటలు ఏర్పాటు చేశారు. సంక్రాతి సంప్రదాయలను విద్యార్థులకు తెలిసేలా కార్యమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు చీరలు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
అంతాయిపల్లిలోని కలెక్టరేట్‌లో ఏఎన్ఎంలకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో (యూపీహెచ్‌సీలు) ఆరోగ్య కార్యకలాపాలను పర్యవేక్షించడంలో సూపర్‌వైజర్లు, ఏఎన్ఏంలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్, రెగ్యులర్ ఫాలో అప్, రీ-అప్ ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. కేసుల స్క్రీనింగ్, డేటాను ఖచ్చితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇమ్యునైజేషన్, యాంటెనాటల్ కేర్ లక్ష్యాలను చేరుకోవాలని సూపర్‌వైజర్లు, ఎఎన్ఏంలను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ఇతర జిల్లాల్లో కెల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సరస్వతి, డాక్టర్ పద్మావతి, శేషు పద్మ, డీపీఓ (ఎన్‌హెచ్ఎం) మంజులారెడ్డి పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




నవతెలంగాణ-సిటీబ్యూరో
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజయేందర్ రెడ్డి, సంఘం జిల్లా స్థాయి స్టిక్కర్ క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారిణి ఐ.విజయ కుమారి, సంఘం రాష్ట్ర డైనంది (డైరీ)ని జిల్లా ట్రెజరీ అధికారి ఇన్‌చార్జి యాదగిరి జిల్లా పరిపాలనాధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే మన పాఠశాలల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివే విధంగా తర్ఫీదునివ్వాలని, పదో తరగతి ఫలితాల్లో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని కోరారు. జిల్లా ట్రెజరీ అధికారి యాదగిరి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి), ఊరెళ్ల విఠల్, మూడుచింతలపల్లి మండల ప్రధాన కార్యదర్శి టి.మోహన్ బాబు, కీసర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎ.శివకష్ణ, పి. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు రూహి, శామీర్‌పేట్ మండల అధ్యక్షులు పి.రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమ్లా నాయక్, ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి భాషయ్య, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి జి.యాదగిరి రావు, ఉప్పల్ మండల అధ్యక్షులు వినయ్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు పాండు, పాల్గొన్నారు.

హిట్‌రన్ చట్టాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరి రాములు
- ఉప్పల్, రామంతాపూర్‌లో డ్రైవర్ల నిరసన



నవతెలంగాణ-ఉప్పల్
కేంద్ర ప్రభుత్వం లారీ డ్రైవర్స్ జీవితాలకు ఉరి తాళ్లు బిగిస్తూ, లారీ డ్రైవర్ల కుటుంబలను రోడ్డున పడేసేలా తెచ్చిన హిట్‌రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరి రాములు డిమాండ్ చేశారు. హిట్‌రన్ చట్టాన్ని రద్దు చేయాలని ఉప్పల్, రామంతాపూర్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరు రాములు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగితే డ్రైవర్లకు10 ఏండ్లు జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా విధిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిబంధనలను రద్దు చేయాలన్నారు. ఈ చట్టంతో డ్రైవర్ల అందరికీ ఉరితాడు అని అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్ల కుటుంబాలు అంటే కేంద్ర ప్రభుత్వానికి పట్టవా అని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు హిరలాల్ యాదయ్యలు ప్రశ్నించారు. లారీ డ్రైవర్స్‌ను నేరస్తులుగా చేసే ముందు రోడ్లు సరిగా వేయాలన్నారు.

అధికారులకు, పాలకులకు సైతం ఈ చట్టాలన్ని వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న, లారీ డ్రైవర్ యూనియన్ నాయకులు హీరాలాల్, మోహన్ రెడ్డి, కత్తుల యాదయ్య, రాజేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్
చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో తెలంగాణ రజక సంఘం (సొసైటీ) క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..రజక సంఘం సొసైటీ సభ్యులు చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. రజక సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. రజకుల పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు విద్యా, వైద్యం విషయంలో ఎటువంటి సహకారం అవసరమున్నా తనను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమ ంలో రజక సంఘం అధ్యక్షులు కొల్లూరి సాంబరాజు, ప్రధానకార్యదర్శి రాజు, కనకరాజు, మల్లేష్ సాయికిరణ్, రాకేష్, శ్రీనివాస్, రాజు, బాలరాజు తదితరులున్నారు.

శ్రీ మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కాప్రా
శ్రీమారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతీ అమావాస్య రోజున కుషాయిగూడ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తారు. గురువారం శ్రీమారుతి మిత్రమండలి అధ్యక్షుడు గురు మంచి అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి వరగంటి హనుమంతు, ఉపాధ్యక్షులు గురుమంచి వేణుగోపాల చారి, కోశాధికారి సింగిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బాబుగౌడ్, సురేష్‌గౌడ్, వెంకటేశ్‌చారి, శ్రీకాంత్‌గౌడ్, సతీష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకోవాలి



- మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ శివశంకర్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకోవాలని మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐ శివశంకర్ అన్నారు. గురువారం గౌతం నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ గల లిల్లీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనల పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్క్రీన్ పై స్లైడ్స్ వేసి రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. వేగంగా ప్రయాణించే టప్పుడు జంతువుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్, ఏవి స్వామి, ఎస్ఐలు రవి, రమేష్ పాల్గొన్నారు.

అల్వాల్ డీసీ, ఎస్‌హెచ్‌ఓలను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాహుల్ దేవ్‌ను గురువారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ డివిజన్ నాయకులతో తరలి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందచేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, అఫ్సర్ భాయ్, గౌస్ భాయ్, శ్రీనివాస్ గౌడ్, సర్వేష్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ప్రజలు అందించిన మెజార్టీ వల్ల రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ప్రజా నాయకుడు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తలపెట్టిన కృతజ్ఞత యాత్ర గురువారం 130-సుభాష్ నగర్ డివిజన్ లోని జెకె నగర్, కృష్ణమూర్తి నగర్, భాగ్యలక్ష్మి కాలనీ, సుభాష్ నగర్ ఫేస్ - 1, సుభాష్ నగర్ లాస్ట్ బస్ స్టాప్, వెంకటాద్రి నగర్ ల మీదుగా జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నా జీవితంలో మర్చిపోని విధంగా తనను మీ ఇంటి మనిషిగా భావించి అన్ని తామై గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. ఈ కృతజ్ఞత యాత్రలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ చైర్మెన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, బలరాం రెడ్డి, బిజిలి సాంబయ్య, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గురువారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతు మహిళలు, వృద్ధులు, తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద పిల్లల చదువుల పట్ల హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యుల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఫౌండర్ తూటే విజయ్ కుమార్, సభ్యులు డాక్టర్ సత్యనారాయణ, సయ్యద్ సాజిద్, అరుణ్ కుమార్, వీరేందర్ సింగ్, సెల్వ రాజ్ తదితరులు పాల్గొన్నారు.





కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయగా, మరి కొందరు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి సమస్యలను స్వీకరించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే, నిరంతరం అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం పని చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నూతన సంవత్సరంతో ప్రారంభమయ్యే ఈ 2024 సంవత్సరంలో ప్రజలందరి ఇంట భోగభాగ్యాలు, సిరిసంపదలు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సూరారం జిల్లా పరిషత్ పాఠశాలలో యువజన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాసాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపల్ విజయ గోపాల్ జాతీయ సాహిత్య పరిషత్ సలహాదారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠన చేయాలని మేధావులు గురువులు ఇచ్చిన సూచనలు పాటించాలని తెలియపరిచారు. కోల రవీందర్ ముదిరాజ్ భారత్ వికాస పరిషత్ సభ్యులు, సామాజిక కార్యకర్త మాట్లాడు తూ టెన్త్ క్లాస్ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడుతూ విద్యార్థులు టీవీలకు, సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండి ఇష్టంతో చదువుకోవాలన్నారు. హెచ్ఎం యాదగిరి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ ఆటల పోటీలు భారతదేశ ఔన్నత్యం గురించి స్వతంత్ర సమరయోధుల గురించి వివేకానందుని బోధనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ జావిద్, మల్లికార్జున్ మొదలగు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లోని ప్రతిభను ముగ్గులు వెలికితీస్తాయి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళల్లోని ప్రతిభాను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భారత జాతీయ మహిళా సమాఖ్య, (ఎన్.ఎఫ్.ఐ.డబ్లు, సీపీఐ.) భారత కమ్యూనిస్టు పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయ గ్రౌండ్స్‌లో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ సమాఖ్య కార్యదర్శివి. హైమావతి నాయకత్వం వహించారు. సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. ఫ్యాషన్ సమాజంలో నూతన పోకడలు పెరిగుతున్న సందర్భంలో మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మంచిదని కావున ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన రేణుక, వినోద, అభిజ్ఞలకు బహుమతులను ప్రదానం చేసి అందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.స్వామి, వి.హరినాథ్ రావు, సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్యలు పాల్గొన్న వారికి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య నాయకురాలు లక్ష్మీ, మహేశ్వరి, శిరీష, సరిత, ఏఐటీయూసీ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, మున్సిపల్ అధ్యక్షులు చర్లపల్లి రాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ అంథోని విద్యాసంస్థలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-దుండిగల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సెయింట్ అంథోనీ సుచిత్ర, కొంపల్లి విద్యాసంస్థలలో గురువారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా పంచె కట్టులో గ్రామీణ రైతు వేష ధారణలో పాల్గొని తెలుగు సంప్రదాయం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలురకు కైట్ ఫెస్టివల్ పోటీలు నిర్వహించారు. బాల, బాలికలతో సంక్రాంతి సందర్భంగా తెలుగు సంప్రదాయంతో సంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పలు సంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు, అకాడమిక్ డైరెక్టర్ సరితా, పాఠశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోవాలి



- సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

కుత్బుల్లాపూర్ ప్రాజెక్టులోని హస్మత్ పేట సెక్టార్‌లోని బాలానగర్ ఫిరోజ్ గూడలో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్ కాంతమ్మ గుండె నొప్పితో చని పోయింది. ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని గురువారం సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు అధికారి సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు సీడీపీవో విధి నిర్వహణలో ఉద్యోగంలోనే ఉన్నప్పుడు చనిపోతే దహనం ఖర్చు కూడా ఇవ్వకుండా చూడటం బాధాకర అన్నారు. 36సం॥ లు అంగన్వాడీ టీచర్‌గా పని చేసిందని, ఆమె చనిపోతే ఆర్థిక సహకారం చేయక పోవడం బాధాకరమన్నారు. వెంటనే చర్చించి కాంతమ్మ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ భర్త జయకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సృజనాత్మకతను వెలికితీయాలి

- బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహిళలు, యువతులు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ పార్క్‌లో సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ఆయనతోపాటు కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించినప్పుడే దేశం, రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ఈనెల 26 న గణతంత్ర దినోత్సవం రోజున



బహుమతులను అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బోర్డు డైరెక్టర్లు దుర్గ, నాంచారమ్మ, నాగభూషణం, ఆంజనేయులు, సంక్షేమ సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, నారాయణ గౌడ్, మహిళా మండలి సభ్యులు దుర్గ భవాని, చంద్రలీల, లక్ష్మి బాలమణి, మహిళలు యువతులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

బౌరంపేట్ 11 కె.వి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శంభీపూర్, మహేశ్వరం, ప్రణీత్ బ్లూమ్స్, ప్రణీత్ మీడోస్, ల్యాండ్ మార్క్ ఫస్ట్ ఫేస్ ,సెకండ్ ఫేస్, కీర్తి హెూమ్స్, ఎస్ఆర్ కె.సుకృతి విల్లాస్, బౌరంపేట కొంత ప్రాంతం అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని బౌరంపేట ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

ఎంఎల్ఆర్ఐటీలో కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో కైట్ ఫెస్టివల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. కాలేజీకి చెందిన కేం క్లబ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలతో కళాశాల సంక్రాంతి శోభ సంతరించుకుంది. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలేజీ ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా పతంగులను ఎగరేసి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తామన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా పలు కార్యక్రమాలు నిర్వహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, డైరెక్టర్ మర్రి శ్రేయారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ రాధికాదేవి, వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ విజయ శాంతి పరిశీలించారు. నత్త నడకన జరుగుతున్న పనులను చూసి అసహనానికి గురైనారు. డిసెంబర్ వరకే దీనిని నిర్మించాల్సి ఉందని, ఏది ఏమైనా యుద్ధ ప్రాతిపది కన పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. దీని చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, ఢిల్లీ పరమేష్, సత్య నారాయణ, జీవన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సాయిరాం గౌడ్, రాజేందర్, లోకేష్ ,వైద్య సిబ్బంది వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికశాఖ కార్యదర్శితో సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగుల జేఏసీ చైర్మెన్లు, బి.రవి ప్రకాష్, ప్రెసిడెంట్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, రాష్ట్ర కార్యదర్శి మారాం జగదీశ్వర్ కస్తూరి వెంకటేశ్వర్లు ఇతర నాయకులతో పాటు ప్రభుత్వ కార్యదర్శి (ఆర్థిక శాఖ) శ్రీరామకృష్ణతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులకు సత్వర ఆమోదం కోసం వినతి పత్రం అందజేశారు. ఇందుకు ప్రభుత్వ కార్యదర్శి (ఆర్థిక శాఖ) సానుకూలంగా స్పందించారు.



నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మ గూడాలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాలలో మహిళలంతా ఒకచోట చేరి ముగ్గులు, భోగి మంటలు, పొంగళ్లతో కళాశాల వాతావరణం సందడిగా మారింది. కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ..సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేవి పల్లె వాతావరణం, పాడి పంటలు, భోగి మంటలు, డూడూ బసవన్న, గంగిరెద్దుల విన్యాసాలు పైరుగాలితో వాతావరణం పంట పొలాలన్నీ ఆహ్లాదంగా ఆనందంగా మారతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్ లోకనాథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయానికి ప్రతి రైతు ఇంటికి పండించిన పంట చేతికి అందుతుందని తద్వారా పల్లెల్లో రైతులు ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. కాబట్టి ఈ పండుగను రైతు పండుగ అని కూడా అంటారన్నారు. కాలానికి తగ్గట్టుగా మనం మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవా లన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కళాశాల ప్రాంగణం అంగరంగ వైభవంగా మహిళలు ముగ్గులు పోటీలు, గాలి పటాల ఎగిరివేయడాలు, భోగి మంటలతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి దంపతులు, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి దంపతులు, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. లోకనాథం, ఎస్ఎసి డీన్ డా.టీ.ల్ రామదాసు, ఎస్ఎసి కన్వీనర్ శైలజ రెడ్డి, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న సేవలు మరువలేనివి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వడ్డెర ఓబన్న సేవలు మరువలేనివని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో లాస్ట్ బస్ స్టాప్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గురువారం వడ్డెర ఓబన్న 217 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రేపన్ గిరిబాబు, ఎర్రలక్ష్మయ్య, ఇరగ దిండ్ల వెంకటేష్, హనుమయ్య, సిద్దయ్య, దుర్గయ్య, యాదగిరి, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో గురువారం వడ్డెర కులస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాలలువేసి, వడ్డెర కులస్తుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షుడు సాగర కృష్ణ బండారి శ్రీనివాస్ రాజు, యు.రాజు , లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఉత్పత్తుల ఎగుమతుల్లో ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్స్



నవతెలగాణ-బాలానగర్

ఉత్పత్తుల ఎగుమతుల్లో ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్స్ మంచి వేదికగా ఉపయోగపడతాయని సూక్ష్మ, చిన్న, మధ్యత రహ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఎంఎస్ఎంఈడీ) అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్ అన్నారు. ఎక్స్‌పోర్ట్స్ యూజింగ్ ఈ-కామర్స్ ప్లాట్ఫామ్స్ అంశంపై కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తాలో గల ఎంఎస్ఎంఈడీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేలా ఈ-కామర్స్‌ను ఉపయోగించు కోవచ్చన్నారు. దీంతో తయారీదారు, వినియోగదారుల మధ్య మూడో వ్యక్తులు ఉండే ఆస్కారం ఉండదని తెలిపారు. అనంతరం ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ లేడీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ రీతూషా మాట్లాడుతూ ఈ-కామర్స్‌లోని ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ బెంగళూరు విభాగం ప్రతినిధి ప్రతిభా యాదవ్, బెంగళూరు వాల్మార్ట్ వృద్ధి జోనల్ హెడ్ అవెజ్బుకారి, డ్యాక్ నిర్యత్ కేంద్ర సహాయ సంచాలకుడు హమిల్బూర్ శరత్కుమార్, ఎంఎస్ఎంఈడీ సహాయ సంచాలకులు ఎం.వి. సుధీర్ కుమార్, జీ.ఎస్.బిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు దీన్ దయాళ్ నగర్ లర్న్ సుధీక్షా ప్లే స్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు హరిదాసుగా, రైతుగా సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. పతంగులు ఎగురవేశారు. రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మంజుల, కరస్పాండెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



జాతీయ సమైక్యతా శిబిరానికి
కాంటిన్ జెంట్ లీడర్‌గా డాక్టర్ జాహేదా



నవతెలంగాణ- హయత్ నగర్

ఈ నెల 14 నుండి 20 వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉన్న ఎమ్ఎల్ఆర్ కళాశాలలో జరిగే జాతీయ సమైక్యతా శిబిరానికి ఉస్మానియా యూనివర్సిటీ కాంటిన్ జెంట్ లీడర్‌గా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాహేదా బేగం ఎంపిక అయ్యారు. ఏడు రోజులపాటు జరిగే ఈ జాతీయ సమైక్యతా శిబిరానికి వివిధ కళాశాలల నుండి ఎంపికైన ఆరుగురు విద్యార్థుల బృం దానికి జాహేద బేగం నాయకత్వం వహిస్తారు. రెండోసారి లీడర్‌గా ఎంపికైన డాక్టర్ జాహేదా బేగంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జోత్స్నప్రభ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

ఉచిత వైద్య శిబిరంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

మేడిపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని మేడిపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపు 200 మంది పాల్గొని బిపి, షుగర్ పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. అనం తరం అమావాస్య సందర్భంగా దాదాపు 500 మందికి నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమానికి హాజరయ్యారు. మేడిపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, సెక్రెటరీ కె ప్రకాష్, ట్రెజరర్ ఈ రాంబాబు, భువనగిరి శ్రీధర్, పెద్ది గిరీష్, వెంకటేష్ , ఐవీఎఫ్ రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి నరేష్ గుప్తా పాల్గొన్నారు.



బీఎన్ఎస్ చట్టాన్ని
ఉపసంహరించుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బీఎన్ఎస్ చట్టంలోని నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని పెద్ద అంబర్‌పేట లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ వద్ద విజయవాడ జాతీయ రహదారి పై గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ డ్రైవర్స్ మాట్లాడుతూ బీఎన్ఎస్ చట్టంలోని నిబంధనలు లారీ డ్రైవర్ల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. హిట్ అండ్ రన్ చట్టంతో 10 ఏండ్లు జైల్, 7 లక్షల జరిమానాతో డ్రైవర్ల జీవితాలు కనుమరుగై పోతాయన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి చట్టంలోని నిబంధనలను మార్పు చేయాలని కోరారు. లారీ డ్రైవర్లు చేపట్టిన ధర్నా వలన జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో హయత్ నగర్ సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని, లారీ డ్రైవర్లతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. అనంతరం ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరించారు. ఈ ధర్నాలో డ్రైవర్లు మహేందర్, బిక్షపతి, చక్రవర్తి, అంజిరెడ్డి, కృష్ణ, మల్లేష్, జంగయ్య తదితరులు ఉన్నారు.

సింగరేణి సీఎండీని కలిసిన ఉద్యోగులు



నవతెలంగాణ- నాగోల్

సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను గురువారం హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవనంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండంరాజు రామచంద్రరావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆలవందారు వేణుమాధవ్, ఉపాధ్యక్షులు కంచె బీరయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అపరిమిత అన్ని రకాల ఉచిత వైద్య సౌకర్యం, సింగరేణి ఆసుపత్రిలో సిపిఆర్.ఎస్ఎస్ మెడికల్ కార్డులో నిమ్స్ టారిఫ్‌లో 40% కోత విధించరాదని, వీటితోపాటు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు సీఎండీకి వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలపై సీఎండీ బలరాం నాయక్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. అనంతరం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారి వెంట సింగరేణి విశ్రాంత ఉద్యోగులు జి. కనకయ్య, ఎస్.నర్సింగరావు, ఎస్ఎస్‌వి ప్రసాద్, పూర్ణప్రకాష్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు




- తహసీల్దార్ మాధవిరెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మాధవిరెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామానికి చెందిన కొందరు సర్వే నెంబర్ 92లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని ప్రహరి గోడ నిర్మాణం చేపట్టారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం బాలాపూర్ మండల తహసీల్దార్ మాధవిరెడ్డి ఆదేశం మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన ప్రహరి గోడను జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాధవిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకొని, నకిలీ డాక్యుమెంట్లను తయారు చేసి కోట్లాది రూపాయలు గడిస్తున్నారని మండి పడ్డారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్'



నవతెలంగాణ-తుర్కయంజాల్

విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో కేంద్రీకృతమై ఉన్నదని ప్రముఖ సైంటిస్ట్, సైకాలజిస్ట్ గంప నాగేశ్వర రావు, డాక్టర్ అలేఖ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని సంకల్ప్ స్కూల్ వార్షికోత్సవ సంబరాలు, ఉడాన్ 2024 కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటించాలన్నారు. సైన్స్, విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని విద్యార్థులు నూతన ఒరవడితో జ్ఞానాన్ని సముపార్జించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్యాలు, కరాటే, యోగా తదితర కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాంరెడ్డి, స్కూల్ చైర్మన్ కందాడ లక్ష్మారెడ్డి, కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ కందాడ సురేందర్‌రెడ్డి, స్కూల్ డైరెక్టర్స్ కుమార స్వామి, మధుకర్ రెడ్డి, రాజు, విద్యావేత్త చలపతి పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల వేతనాల సవరణ చట్టం అమలు చేయాలి



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్ఐసి ఉద్యోగుల వేతనాల సవరణ చట్టాలను వెంటనే అమలు చేయాలని ఎల్ఐసి సిబి 15 నాయకులు హైదరాబాద్ డివిజన్ ఆదేశం మేరకు సిటీ బ్రాంచ్ 15లో ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు చంద్ర శేఖర్, రఘురామన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా వేతన సవరణ చట్టాలు, రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎల్ఐసి సిబి 15 ఉద్యోగస్తులు, సిబ్బంది, నాయకులు భారతి, దివ్య, పద్మావతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీరామ్ కాలేజ్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ మార్గదర్శి కాలనీలోని శ్రీరామ్ కాలేజ్‌లో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రమేష్ మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులకు ప్రతి పండుగ ప్రత్యేకతను, సాంప్రదాయాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగమణి, సిబ్బంది నాగ లత, నాగమణి, రామ సుధా, రామ శేషు, శ్వేత గుప్త, నవనీత, రవీంద్రము, నాగేశ్వరరావు, వెంకటేశం , నరేష్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

'అయోధ్య' పేరుతో
మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ

- మోడీ కుటిల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ-తుర్కయంజాల్

కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం కోసం అయోధ్య రామ మందిర నిర్మాణం పేరుతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ఆరోపించారు. తుర్కయాంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రొక్కం సత్తిరెడ్డి కళ్యాణ మండపంలో సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా భారత రాజ్యాంగానికి, లౌకిక, ప్రజాస్వామ్య విధానాలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆరోపించారు. అందులో భాగంగానే ఇటీవల కాలంలో పార్లమెంటుపై జరిగిన పొగబాంబు దాడికి సంబంధించి సమాధానం చెప్పాలని ప్రశ్నించిన 146 మంది పార్లమెంట్ సభ్యులను నిర్దాక్షిణ్యంగా సస్పెండ్ చేయడం నియంత పాలనకు నిదర్శనమన్నారు. 2002లో గుజరాత్ అల్లర్ల సందర్భంగా బిల్ కిస్ బాను ఘటనపై నిందితులకు గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిన క్షమాభిక్ష తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ సంపద అంతా కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లో పోగుబడుతుందని, అత్యధిక మంది ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితికి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి..

దేశంలో బీజేపీ హిందుత్వ ప్రతినిధిగా చెలామణి కావాలని ప్రయత్నం చేస్తున్నదని అందులో భాగంగానే అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించడం రాజ్యాంగ వ్యతిరేకమైన చర్యనేగాక, మత రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత ఉన్మాద చర్యలకు, రాజ్యాంగ వ్యతిరేకమైన విధానాలకు పాల్పడుతున్న బీజేపీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలను కోరారు. రామమందిర అక్షింతల పేరుతో దేశంలోని ప్రజలందరినీ నరేంద్రమోడీ మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. ఆయన కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

ఇండ్లు, రేషన్‌కార్డుల దరఖాస్తులే ఎక్కువ..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలు భాగంగా ఇటీవల దరఖాస్తులు స్వీకరించగా..సుమారు ఒక కోటీ ఇరవై అయిదు వేల మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అందులో అత్యధికంగా ఇండ్లు, రేషన్ కార్డుల సమస్య తీవ్రంగా ముందుకొచ్చిందని చెప్పారు. వీటి అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే.. ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామేల్, యం.చంద్రమోహన్, డి.జగదీష్, జి.కవిత, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్ ఇ. నర్సింహ, కె .జగన్, కె . శ్రీనివాస్ రెడ్డి, సీహెచ్ జంగయ్య, ఏ. నర్సింహ, ఎస్ శ్యామ్ సుందర్, డి.రాంచందర్, కె. నర్సిరెడ్డి, ఎస్.మల్లేష్, పి. అంజయ్య ఏ.రవి కుమార్, వివిధ ప్రజా సంఘాల జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో రౌడీ షీటర్ దారుణ హత్య



నవతెలంగాణ- బడంగ్ పేట్

పాత కక్షలతో షాహిన్ నగర్‌లో రౌడీ షీటర్ దారుణ హత్యకు గురైన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గురువారం ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొత్తపేట్ గ్రామంలోని అబుబారక్ కాలనీలో మహమ్మద్ ముబారక్ సిగార్ అలియాస్ ముబీన్ (33) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతను ప్రతి నిత్యం శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం, కిడ్నాప్‌లు, హత్యలు చేయటంతో 23 కేసులు నమోదు అయ్యాయి. పలు కేసుల్లో జైల్లో ఉన్న మహమ్మద్ ముబారాక్ సిగార్ ఇటీవల బైల్‌పై బయటకు వచ్చాడు. అతనికి ఎంతో కాలంగా అదిల్, అమీర్, హుస్సేన్‌లతో పాత కక్షలు ఉన్నాయని తెలిపారు. బుధవారం రాత్రి 12గంటల సమయంలో షాహిన్ నగర్ కాలనీలో వాదిహే ముస్తాఫా వద్ద నిర్మానుష్య ప్రాంతంలో మహమ్మద్ మునారక్ సిగార్‌తో లంగర్ హౌస్, రాజేంద్ర నగర్‌కు చెందిన రౌడీ షీటర్లు అధిల్, అమీర్, హుసేన్‌లు మరి కొంత మందితో కలిసి మాట మాట పెరిగి గొడవకు దిగి కత్తులు, కర్రలతో సిగారుపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. అతని శరీరంపై 10 కత్తి పోట్లతో పాటు మర్మాంగంను కోసి నిందితులు పరారయ్యారు. మృతుని సోదరుడు అమీర్ సిగార్ బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



నవతెలంగాణ - సంతోష్‌నగర్

వేర్వేరు చోట్ల ఓ మహిళ, ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం కుర్మాగూడ డివిజన్ చంచలగూడకు చెందిన హనీఫా బేగం స్నేహితురాలు ఇంటికి వెళ్ళింది. ఈ నెల 7న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. కానీ ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



వృద్ధుడు అదృశ్యం

హైదరాబాద్ యాకుత్‌పురా నియోజకవర్గం బాగ్-ఈ- జహీరా కాలనీకి చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 6న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతని కుటుంబ స భ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో వెతికారు. అ యినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదానం ఎంతో గొప్పది : కోటయ్య



నవతెలంగాణ - సంతోష్ నగర్

అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని చైర్మన్ శ్రీరామ కోటయ్య అన్నారు. ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమంలో భాగంగా గురువారం మార్గశిర అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి విశేష పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. తర్వాత ఛత్రీనాక పాత పోలీస్ స్టేషన్ వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు చీల రాములు గుప్త, విశ్వేశ్వరయ్య గుప్త, అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త, ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్, కోశాధికారి కొల్యూరి నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి, సభ్యులు గుబ్బ శ్రీనివాస్, ముక్క శేఖర్, బెజగం సంతోష్, శిరంగి సంతోష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా రహీంపుర ప్లే గ్రౌండ్ వద్ద ఆయన విగ్రహానికి రెలైన్స్ స్కూల్ డైరెక్టర్ జితేందర్ సింగ్, స్థానిక నాయకుల తో కలిసి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్..

నవతెలంగాణ - ధూల్ పేట్

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాం : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ కట్ట వద్ద నూతనంగా నిర్మించదలచిన బ్రిడ్జి వెడల్పు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా సరూర్ నగర్ కట్ట, పోస్ట్ ఆఫీస్ చౌరస్తా, గాంధీ బొమ్మ దగ్గర రోడ్డు విస్తరణ పనులు చేయడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించవొచ్చు అని తెలిపారు. ఇందుకోసం బ్రిడ్జి వెడల్పు పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఒక్కొక్కటిగా పనులు ప్రారం భం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, కందికంటి శ్రీధర్ గౌడ్, రమణారెడ్డి, యదా శంకర్, వీక్కీ, శివరాం, ప్రదీప్, అధికారులు ఈ.ఈ.శ్రీనివాస్, ఏ.ఈ. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్య భాష్యంతోనే సాధ్యం'




నవతెలంగాణ - సంతోష్‌నగర్

నాణ్యమైన విద్య భాష్యంతోనే సాధ్యమని సీఈవో చైతన్య, జెడ్ ఈవో అంకమ్మరావు అన్నారు. హైదరాబాద్ సంతోష్ నగర్‌లోని భాష్యం ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ పరిధిలోని వంగా శంకరమ్మ గార్డెన్‌లో రెండోవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి విద్యతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి, ప్రోత్సహించడంలో భాష్యం ఎప్పుడు ముందుంటుందన్నారు. మా భాష్యం విద్యా సంస్థలు అన్ని రాష్ట్రాలలో నెలకొల్పడం జరుగుతుందంటే..దానికి ముఖ్య కారణం మా భాష్యంలో నాణ్యమైన విద్యను అందించడమేనన్నారు. సంతోష్ నగర్ ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇప్పటి వరకు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో భాష్యం విద్య సంస్థలు నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తర్వాత అకౌంట్ మిక్స్ స్పోర్ట్స్ అటెండెన్స్‌లో ముందంజలో ఉన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డాక్టర్ సోమశేఖర్, ప్రముఖ మెజిషియాన్ రామ్ అఖిల్, విద్యార్థుల తల్లీ దండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న పోరాట స్ఫూర్తితో వడ్డెర వృత్తిదారుల హక్కులు సాధించుకోవాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్ అన్నారు. తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో గురువారం వడ్డెర ఓబన్న 217 జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర సోషల్ మీడియా కన్వనర్ దేరంగుల రామకృష్ణ మాట్లాడుతూ వడ్డె ఓబన్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. సైరా నర్సింహా రెడ్డికి సర్వసైన్యాధక్ష్యులుగా ఉండి, బ్రిటిష్ వారు విధించిన అధిక పన్నులుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన మహానుభావుడు అని కొనియాడారు. వడ్డెర వృత్తిదారులకు బీమా సౌకర్యం కల్పించి, గుట్టలపై క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు నర్రా బిక్షపతి, ఓర్సు శ్రీనివాస్, దేరంగుల వినయ్, తన్నీరు సైమన్, గండికోట సత్యం, దేరంగుల బాల కృష్ణ, బాయ్ ముత్య శ్రీనివాస్, గండికోట కృష్ణ, వేముల మల్లేష్, వేముల శ్రీను, వేముల విజయ్, ఆలకుంట్ల సందీప్, శ్రీధర్, కృష్ణ వరికుప్పల శ్రీకాంత్, అంజి, వేముల వాసు వేముల రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ- హయత్‌నగర్

వడ్డెర ఓబన్న 217 జయంతిని మన్సూరాబాద్ డబల్ బెడ్ రూమ్‌లో నర్రా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్, వడ్డెర కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షులు తన్నీరు రమణయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం ఎల్బీనగర్ అధ్యక్షులు గుంజ బాల్రాజ్, ప్రధాన కార్యదర్శి గోగుల రాజు, పల్లపు కృష్ణంరాజు సహాయ కార్యదర్శి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసుల ఆత్మబంధువు హైమన్ డార్ఫ్

- ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు

నవతెలంగాణ-ఓయూ

ఆదివాసి ప్రజల ఆత్మబంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ అని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఆయన ఆధ్వర్యంలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు హాజరై హైమన్ డార్ఫ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్ట్రేలియా దేశంలోని వియత్నా నగరంలో జన్మించిన ఆయన ఆదివాసుల జీవన విధానం, సాంస్కృతి సాంప్రదాయాలపై అధ్యయనం చేసేందుకు కొమరం భీం జిల్లా కెరి మిరి ప్రాంతంలోని మార్లవాయిలో నివాసం ఉంటూ తన జీవితాన్ని ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం ఏఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరివేని ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి బొచ్చు నరేష్, ఐపతి రావు, కోశాధికారి కల్తి వెంకన్న, నాయకులు సురేష్, కోరేంత సు గుణ, గెడెం ప్రవీణ్, రేసు భావన, తొడసం శ్రీవాణి, పెందూరు సోనాలి వివిధ విద్యార్థి సం ఘాల నాయకులు డాక్టర్ బొమ్మెర సమ్మన్న, వర్షిత్ రెడ్డి, శాస్త్రి పాల్గొన్నారు.


సికింద్రాబాద్ జై స్వరాజ్ ఎంపీ అభ్యర్థిగా థామస్

నవతెలంగాణ-సిటీబ్యూరో



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలోని సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా ఆర్ ఎస్ జె థామస్‌ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావుగౌడ్ ఖరారు చేశారు. హ్యుమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన థామస్ సీనియర్ జర్నలిస్ట్. అలాగే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న సేవా దక్పథాన్ని పరిగణనలోకి తీసుకుని థామస్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్టు కాసాని తెలిపారు. సికింద్రాబాద్ లో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ సమావేశాల్లో థామస్‌ను కండువా కప్పి పార్టీలోకి కాసాని ఆహ్వానించారు. సామాన్య ప్రజల సమస్యలను మరింతగా పరిష్కరించాలంటే రాజకీయాల ద్వారానే సాధ్యమని ఆలోచించి జై స్వరాజ్ పార్టీలో చేరానని ఆర్ ఎస్ జె థామస్ అన్నారు. తన పట్ల నమ్మకంతో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఖరారు చేసిన కాసాని శ్రీనివాస రావుగౌడ్ కు థామస్ ధన్యవాదాలు తెలిపారు.

కిక్కిరిసిన రైల్వే స్టేషన్





సంక్రాంతి సమీపిస్తుండడంతో నగరంలోని బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ నెలకొంది. దాదాపు అన్ని బస్సులు, రైళ్లు నిండితున్నాయి. గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిన దృశ్యాలు

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-హాయత్‌నగర్

ఎల్బీనగర్ కామినేని చౌరస్తాలో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో సరూర్ నగర్ కు చెందిన వినయ్ బాబు అనే వ్యక్తి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించి, భూతు మాటలతో విరుచుకుపడ్డాడు. ఈ మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లండి..

సరైన పత్రాలు చూపించి వారి వారి వాహనాలు తీసుకుని వెళ్లాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు సూచించారు.ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడిన 26 బైకులు స్టేషన్‌లో భద్రపరిచామని, వాహనాల యజమానులకు నోటీసులు ఇచ్చి సమాచారం తెలియపరిచామన్నారు. యజమానులు వచ్చి సరైన పత్రాలు చూపించి వాటిపై ఉన్న చలాన్లను క్లియర్ చేసి వాహనాలను తీసుకెళ్లగలరని తెలిపారు. సమాచారం కోసం 8712662446ను సంప్రదించగలరన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE MEDCHALMEDCHAL-MALKAJGIRI DISTRICT. AT: MEDCHAL OS.NO 760 OF 2023

Between:
Mora Pentamma and others ...Plaintiffs
And
All concerned ...DEFENDANTS

To,
All concerned,
WHEREAS, the above named Plaintiffs filed OS. No. 760 / 2023 before this Hon'ble Court suit for declaration of legal heirs of deceased Mora Myasaiah. The said suit is posted on 19-02-2024 for the appearance of concerned any who are interested.
Therefore the concerned herein summoned to appear before Principal Junior Civil Judge Medchal Medchal-Malkajgiri District At : Medchal on 19-02-2024 at 10-30 AM failing which the above matter will be declared exparte.

//By Order of court//
(Pavan Kumar Palakurthi)
Advocate
Ground Floor, #G-2, Ganesh Nilayam, Beside Civil Court Complex, Medchal. pavangoud18877@gmail.com
Cell: 9948291871

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST :: AT : IBRAHIMPATAN. O.S.No. 469 OF 2021

BETWEEN:
Mohammed Raziya and another ... Plaintiff
AND
Mohammad Afzal and others ... Defendants

To,
9. M/s GEO Estates, rep by its partners Sheik Sultan Mahamood, S/o Late Shurfoodin, Aged: 68 Yrs, Occ: Business, R/o H.No 13-4-505, Nirmal Kamala Sadan, Gupta Garden, Ramnathpur, Hyderabad, 500013. 10.T Netaji, S/o T.S Ramar Rao, Aged: 50 Yrs, Occ: Business, R/o H.No 2-1-402/1/1, Door No 120, Nallakunta, Hyderabad, 500044. 11.Vikas Kumar Agarwal, S/o Late Ram Bilas Agarwal, Aged: 55 Yrs ; Occ: Business, R/o H.No 21-1-872, Ghanzi Bazaar, Hyderabad.
... Defendants No.9 to 11

Please take notice that the Plaintiff has filed the above SUIT for Partition and separate possession against the Defendants in respect of Suit Schedule Property and the same has been posted for your appearance on 07-03-2024. Hence, you are make it convenient to appear before the Hon'ble Court, on 07-03-2024 at 10:30 AM. Otherwise the matter will be decided against you.

\\ **By order of the court** \\
M/s. G. CHANDRA SHEKAR REDDY
Advocates
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad – 79.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD O.S.No.1846 of 2021

Between:
Khudrath Ali Khan and others ...Plaintiffs
And
Kamran Mirza and others ...Defendants

To,
1.Chama Pratap Reddy, S/o. Yadagiri Reddy A/a.79 yrs, Occ: Agriculture, R/o.16-2-668/C.Near Police Hospital. Malakpet, Hyd
2.Syed Saleemuddin. S/o.Syed Moinuddin Ahmed, A/a.73 yrs,Occ: Business, R/o.H.No.16-2-668 /C Near Police Hospital,Malakpet,Hyd
3.Diraj S/o.Babu Prasad, A/a.67 yrs, Occ:Business, R/o.H.No.5-1-9 64/1, Gowliguda, Hyd
4.Mir.Mahmood Ali, S/o.Mir Kazim Ali, A/a.66 yrs, Occ: Business, R/o H.No.20-1-482. Khaja Pahadi Tadban, Hyd
5.Shaik Lateef, Shaik Imam, A/a.68 yrs, Occ: Private Service, R/o.Balanagar, Hyd
6.Shaik Lateef, S/o Shaik Imam, A/a.68 yrs, Occ: Private Service. R/o.H.No.3-22 Hakeempet, Secunderabad
7.Jafferunnissa Parveen, D/o Late Syed Ibrahim Quadri, A/a.42 yrs, R/o.Saleheen Colony, "S" Kunta, Tadbund, Hyd
8.Rafeequnnisa Begum, W/o Late Syed Ibrahim Quadri A/a.68 yrs, Occ: Household, R/o.19-4-279/S/ 13 /1, Saleheen Colony, N.S.Kunta Tadbund, Hyd
...Defendants No.17 to 19, 24, 26 to 27, 32 and 35

Please take notice that the above said Suit No.1846 of 2021 has been filed before the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad seeking a relief of declaration of Sale Deeds as Null and void and the Hon'ble Court was pleased to permit issuance of notice through paper publication vide orders dated **20.012.2023** in O.S.No.1846 of 2021.
The Hon'ble Court has posted the above said matter **on 23.01.2024** for your appearance in the matter. If no appearance is entered by you **on 23.01.2024**, the matter will be proceeded with in your absence and will be decided on merits.

(By Order of Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad in O.S.No.1846 of 2021)
Sd/-
Ashish Samat,
Advocate
H.No.1-8-54/1/1, P.G. Road, Secunderabad
Cell:8142071912/04023393363

IN THE COURT OF THE X ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD E.A.No. 10 of 20 23 In E.P.No.420 of 2019

Between:
M/s.The citizen Co-operative Society Ltd., Rep. by its Legal Officer ...Petitioner/Decree Holder
And
1.Sri Lolakapuri Sathish Kumar
2.Sri Lolakapuri Yadagiri died as per LRS Respondent No.1,4 and 5
3.Sri P.Kishore Kumar and others
...Respondents/Judgment Debtors/ Proposed Judgment DebtorsNo.1,4 & 5

To,
1.Sri.Lolakapuri Sathishkumar, S/o.Late Lolakapuri Yadagiri,
4.Smt.Lolakapuri Neelavathi, W/o. Late Lolakapuri Yadagiri
5.Smt.Sudha Rani.D/o.Late Lolakapuri Yadagiri,
All are Residents of: H.No.7-1-307/17/A/3/8, Subhasnagar, Santha nagar, Hyderabad And also at: H.No.15-5-291&292, Osman Shahi, Gowliguda, Hyderabad-12.
...Respondent No.1,4&5/ Proposed Judgment Debtor No.1,4&5.

Please take Notice that the above named Petitioner/Decree-Holder had filed above E.A.No.10 of 2023 Under Section 50,order XXII Rule 4 of C.P.C R/with Rule 28 of C.R.P. for you are bring the Legal heirs of Late Lolakapuri Yadagiri (Jdr No.2), as Judgment Debtor No.1, 4 and 5 in main E.P.No.420 of 2019. The said E.A.No.10 of 2023 is posted **on 31-01-2024 at 10-30 AM** for your appearance, you are hereby directed to appear either in person or through an advocate, failing which the matter will be decided, as per law in your absence.

//BY ORDER OF THE COURT//
BALLIREDDYGARI VENKATESWARA REDDY SATTIRAMACHANDRA REDDY
Advocates
Plot NO.8, H.No.11-13-498, RoadNO.3, Haripuri Colony, Ramakrishna puram Post, R.R.District, HYDERABAD-102, Cell No:9440424471

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT O.S.No.362 OF 2021 AT: MEDCHAL

BETWEEN:
Smt.B.Laxmi Bhai ...Plaintiff
Smt.B.Karthika & 2 Others ...Defendants

NOTICE

The above named Plaintiff has filed the above petition Under Order VII Rule 1 R/W Section 26 of CPC for Suit for Perpetual Injunction and the Hon'ble court was pleased to order notice to the Defendants, but the notice to Defendants (1 & 2) returned as un-served and served to the Defendant No.3 and it has become impossible to serve the notice to the Defendants (1 & 2), through regular procedure i.e., through court and registered post acknowledgement due. As such, it has become just and necessary to serve notice to the Defendants (1 & 2), we have filed the Petition Under Section Order 5 Rule XX of CPC, but the same Hon'ble Court allowed the petition and directed to publish notice in NAVA TELANGANA, local newspaper of Medchal. The said case stands posted **to 19-02-2024**. If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiff, they may file their objections before the Hon'ble Principal Junior Civil Judge Court, Medchal on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

//By Order//
-Sd-
J.SRINIVAS
Advocates for the Plaintiff
H.No. 17-705/1 Indra Nehru Nagar, Malkajgiri, Hyderabad
ADVOCATES

IN THE COURT OF CHIEF JUDGE-CUM-MACT, CITY CIVIL COURTS. At: Chatta Bazar, Hyderabad. MVOP No. 810 of 2023

BETWEEN:
Basamma, ..Respondent/s.
AND
Andrapradesh State Road Transport Corporation (TSRTC), & Anothers. ...Petitioner/s.

To,
Laxmi.G., W/o:Laxman.G., Age:24 years, Occ:House wife, R/o:5-22/1, Korviched,Basheerabad, Ranga Reddy-501143

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on 19-01-2024 by 10.30 a.m., the matter will be decided in your absence.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY (AP/52/1996)
MA (Eco), LLM (Con)
ADVOCATE
Flat No. 1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar,Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.
Phone: 9440687160.Mail id: putta.thirupathireddy@gmail.com

CHANGE OF NAME

I, Vegesna Suman (Old Name) W/o. Danturi Bulchi Venkatapathi Varma Residing at Flat No.204, Royal Oaks Apartment, Ganga Enclave, Petbahseerabad, Jeedimetla, Mandal: Quthbullapur, Medchal- Malkajgiri Dist., Hyderabad,Telangana State-500055. I changed my name to **DANTULURI SUMAN VARMA** (New Name) Hence forth I will be known as **DANTULURI SUMAN VARMA**

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE R.R. DISTRICT AT: L.B. NAGAR O.S.No.621 OF 2022

Between:
Jogu Krishna & Others ...Plaintiffs
AND
Jogu Balraju @ Balraj & Others ...Defendants

NOTICE

To,
17] JOGU SAMAIAH, S/o.Late Jogu Papaiah, Aged 70 yrs, Occ.: Agriculture, R/o.H.No.5-96, Sri Ram Colony, Jalpally, Keshavgiri, R.R.District.
21]L.JAYA BHARATHI, W/o.L.V. Ramana Reddy A/a.55 Yrs, R/o Flat No.201 H.No.7-1-63/B, Millenium Royale, Dharam Karam Road, Ameerpet, Hyd.
24) HUMMING HUB, Rep. by Managing Partner N.Siva Nagendra S/o Late Anji Reddy Aged 54 Yrs, Occ.: Business R/o Plot.No.32 Aditya Port View, Puppalguda Rajrnder Nagar Mandal, R.R.Dist
25] CHINTA SASIDHAR, S/o. Chinta Visweswara Rao, Aged 49 Yrs, Occ.: Business R/o Plot No.550/A, Road No.92, Phase-3, Jubilee Hills, Hyd-5000 33,

Please take notice that the Plaintiffs herein had filed the above suit seeking the relief of Declaration of Title & Cancellation of Documents & Perpetual Injunction in respect of the Suit Schedule-A to C properties against the Defendants and the said matter is posted **to 23.01.2024** for your appearance.
Hence, you are requested to appear before the above said Hon'ble Court **at 10:30 a.m.** on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law. Hence, this notice.

(BY ORDER OF THE COURT)
AKULA MAHESH KUMAR
Advocate
Flat No.206, 2nd Floor, Indra Dhanush Apartments, Beside Axis Bank, Road No.2, Banjara Hills, Hyd-034. Cell: 98489 33536

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XVI ADDL. METROPOITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT; AT: IBRAHIMPATNAM OS.NO. 05 OF 2019

Between:
Dharu Ashok Rao & another ... Plaintiffs
AND
R.Vinod Kumar and another ... Defendants

To
1) R. Vinod Kumar, S/o. Krishna, R/o. H.No.7-221, Plot No.88, Sri Shakti Nagar,Jillelguda, Saroornagar, R.R. District.
2) N. Murthy alias T.Ch.L. Murthy, S/o. Ramakrishna Murthy,R/o. H.No.3-121/1, Vikas Nagar, Dilsukhnagar, Hyderabad.

Whereas the Plaintiffs herein above have filed the above Suit for Perpetual Injunction against the Defendants. The above case is posted to 17.01.2024. You are hereby summoned to appear either in person or through your advocate at 10-30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the petition will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
(K. YADAGIRI RAO)
Advocate
207 & 208 Aditya Towers, Vinayaka Nagar, Neredmet, Secunderabad

---

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE,RANGAREDDY DISTRICT AT: KUKATPALLY O.S.NO. 66 OF 2020

BETWEEN:
NARSINGARI LAKSHMI AND ANOTHER ...PLAINTIFFS
AND
CHITTIBOINA SAROJAMMA AND OTHERS ...DEFENDANTS

DEFENDANTS
4. VINEETH SURYANARAYANA RAJU,S/o.A.Gopal Raju,Aged 36 years, Occ: Not Known,R/o.H. No.11-4-646/B2, Flat No.101, Saifabad, A.C.Guards, Hyderabad
5. V.CHAITANYA KUMAR,S/o. V.V.Boma Raju,Aged 42 years, Occ: Not Known,R/o.H.No.11-4-646/B2, Flat No.101,Saifabad, A.C.Guards, Hyderabad

The Plaintiff i.e., NARSINGARI LAKSHMI AND 3 OTHERS have filed O.S.No.66 of 2020 before Hon'ble III Additional District Judge, Ranga ReddyDistrict, At: Kukatpally to for Partition against Defendants. The Hon'ble Court ordered to issue Publication to the Defendant No.4 and 5 inviting objectionsfor the above suit filed by the Plaintiff. The defendant or through counsel Shall appear before the Hon'ble III Additional District Judge, Ranga Reddy District, At: Kukatpally on 06.03.2024 at 10-30 A.M., failing which the above matter will be decided on merits & any objections received thereafter will not be entertained.

**// By Order of the Hon'ble III Additional District Judge, Ranga Reddy District, At: Kukatpally **
M.KRISHNA CHAITANYA
ADVOCATE,
FLAT NO.301, VISHNU NEST APTS, MADHAPUR, HYD-81, PH No. 8019907907,
Email: mkclawfirm@gmail.com

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM M.M COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI O.S.NO. 10 OF 2024

BETWEEN:
T.Premlata and others ...Plaintiffs
And
The Tahsildar, Kapra Mandal And another ....Defendants

NOTICE

Please take notice that the above said suit is filed by the plaintiffs to declare them as legal heir of Late T. Ravinder, same is posted on 07-02-2024, if any person is having any objection or right, they can make appearance, either by person or pleader, failing which, Hon'ble court shall proceed further as per law.

// **BY COURT ORDER** / /
B.SADANADH-GOUD
M.A., LL.B. ADVOCATE
Office: LIG-219, APIIC 'Colony, Opp. Tulesi Hospital, Kushaiguda, ECIL, Hyderabad-600 062
Mobile: 8519882372

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE: AT: HAYATHNAGAR. O.S.No. 957 of 2023

BETWEEN:
1.Mummidi Krishna Kumar,S/o. Mummidi Raja Rao, aged 71 years, occ:Nil, R/o. H.No.5-25, Road No.4, Almasguda, R.B Redd ynagar,Badangpet, RR District.
2.Mummidi Pankaj Babu, S/o. Mummidi Krishna Kumar, aged 45 years,Occ:Pvt.service, R/o. H.No. 5-25, Road No.4, Almasguda, RB Reddynagar,Badangpet, RR Dist
3.Katti Sunitha, W/o. Katti Anjaneyulu, D/o. Mummidi Krishna Kumar,aged 44 years, occ: Household, R/o EWS 878, 3rd Phase, KPHB colony,Near Venkateshwara Temple, Kukatpalli, RR District. ..Plaintiffs.
AND
1.All concerned.
2.Tahsildar, Hayathnagar Mandal, RR District. ..Defendants.

To
All concerned. ..Defendant No.1.

Please take notice that the above named Plaintiffs filed the above suit to declare them as L.Rs. of deceased Mummidi Rajeshwari who died on 14-5-2021 in respect of land bearing plot No.129, adm.267 Sq.yds. in Sy.No.131, at Sahebnagar Kalan village, Hayathnagar Mandal, R.R. District, bounded by:- North: Plot No.128, South: Plot No.130, East: 25' feet wide road, West: Plot No.102. The above case is posted to 27.1.2024 at 10.30 A.M. If any person having any objections, they may approach to the said court either in person or through their counsel.Otherwise the Plaintiffs will be declare as L.Rs. of the deceased Mummidi Rajeshwari.

K.Jagadeeshwara Chary,
Advocate.
H.No. 2-92/1, Near Post Office, Raghavendra colony, Meerpet, Hyderabad-97.
Cell: 9985893308,

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT :: BAPATLA. I.A. NO. 1051 / 2022 IN O.S. 145 / 2011.

Between:
Shaik Shabana Buran ...... Petitioner.
And
1. Shaik Buran Saheb (Died)
2. Shaik Raziya Sultana
3. Shaik Muntaz Begum
4. Pathan Noorjahan
5. Shaik Rahim Basha
.. Respondents.
(Respondents 2 to 5 are proposed parties)

To,
4) Pathan Noorjahan, wife of Pathan Mahaboob Khan, resident of Door No. 9-5-90/1, Anjaiah Nagar,

ఈ నెంబరు దావాలో Sole Defendant అయిన షేక్ బురాన్ సాహెబ్ గారు ది. 28-08-2022 వ తేదీన మరణించి యున్నారు. వారి తాలూకు వారసులను దావాలో పార్టీలుగా చేర్చమని Order 22, Rule 4 and Section 151 CPC and Rule 26 of C.R.P.C క్రింద I.A. No. 1051 / 2022 క్రింద పిటీషను దాఖలు చేసుకొని యున్నారు. రెస్పాండెంట్స్ 2 to 5 లకు నోటీసు నిమిత్తం ది. 05-02-2024 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారాకాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను exparty చేసి పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా: 05-02-2024.
ఇట్లు
పిటీషనరు తరపు అడ్వకేటు,
D.BHASKAR RAO
Bapatla
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD O.S. No. 374 of 2023

Between:
Sanka Sai Baba ...PLAINTIFF
AND
1.Dasari Yeshu Vardhan
2.Suresh Panchariya ...DEFENDANTS

NOTICE

To
Mr.Suresh Panchariya S/o K.K. Panchariya Aged about 40 years, Occ: Business,R/o H.No.8-3-678/42/E/6, 7, 8/A Flat No.413, My Home Apartments Navodaya Colony, Yellareddyguda Hyderabad - 500 073
Sir,
Please take notice that in the above 0.S., summons were sent to your above address, which are returned un-served. Please take notice that the above O.S. is now posted to 06-02-2024. You are to appear before the above Court on the above date at 10.30 a.m. either personally or through duly instructed advocate, failing which matter will be decided as per law in your absence.

By order of the Court,
VIJAY PISSAY,
P. SANJEEVA REDDY,
Advocates,
3-1-473, Kachiguda, Hyderabad.

IN THE COURT OF HON'BLE VI ADDL. DISTRICT JUDGE: R. R. DISTRICT AT: KUKATPALLY O.S.NO. 467 OF 2017

Between:
Revathi @ Saraswathi& Another ...Plaintiffs
And
ChintalaSivaiah& Others ... Respondents
To

D1) ChintalaSivaiah, S/o. Late Komaraiah,Aged about 67 years, Occ: Nil,
D2) ChintalaSreeRamulu S/o. Late Komaraiah, Aged about 57 years, Occ: Businiess. **D3)**ChintalaSatyanarayana, S/o. Late Balaiah,Aged about 52 years, Occ: business.**D4)**ChintalaKomariah S/o. Late Balaiah, Aged about 47 years, Occ: Business.**D5)**ChintalaVenkatesh, S/o. Late Balaiah, Aged about 45 years, Occ: Business.**D6)**ChintalaRaju S/o. Late Balaiah, Aged about 38 years, Occ: business.**D7)**ChintalaSusheela, W/o. Late NarayanaSwamy, Aged about 50 years, Occ: Business.**D8)**ChintalaSrikanth, S/o. Late NarayanaSwamy, Aged about 28 years, Occ: Business,Defendants No. 1 to 8 R/o. Kondapur village .SerilingampallyMandal, R.R. District. **D9)**Komaramma W/o. A kumaraiah, D/o. ChintalaSreeRamulu,Aged about 37 years, Occ: House Wife, R/o. H. No. 18-9-9/24, Chandrayangutta, Barkas,Bandlaguda, Hyd.**D10)**BolliBagyaLaxmi W/o. Bolli Lakshmi NarayanaD/o. ChintalaSreeRamulu, Aged about 37 years, Occ: House Wife, R/o. H. No. 5-339, Chintal Near Hanuman Temple, Chintal, Jeedimetla, Hyd. **D11)** P Manjula W/o. Srisailam D/o. ChintalaSreeRamulu Aged about 34 Years, Occ: House Wife, R/o. 11-4-297/15/6A, Chilkalaguda, Secunderabad.**D12)** S.varalaxmi W/o Mahesh yadav D/o. ChintalaSreeRamulu, Aged about 28 years, Occ: Housewife, R/o. Plot no. 95-B, Sri Devi Kalyan Estate Park Yapral, Alwal, MedchalDist.**D13)**Chintala Mahesh Yadav S/o. ChintalaSreeRamuluYadav, Aged about 25 years, Occ: Employee, R/o.H. No. 12-1-838, Asif Nagar Hyd.**D14)** Smt. Bhagamma W/o. Sri. E. Muthyalu, Aged about 52 years, Occ: Household R/o.Madhapur Village, SerilingampallyMandal, R.R.District.**D15)** Smt. Papamma W/o. Sri.Venkataiah,Aged about 70 years, Occ: Household R/o.Bulkapuram Village, Shankerpally Mandal, R.R District.
D16) ChintalaLimgam @ shivalingam, S/o. Latepochaiah, Aged about 49 years, Occ: Business.**D17)**ChintalaDurgaiah, S/o. Late Pochaiah, Aged about 47 years, Occ: Business.**D18)**Chintala Padma Rao, S/o. Late Pochaiah, Aged about 47 years, Occ: Business,Defendant 14 to 18 are R/o. H. No. 12-1-863, Asifnagar, Hyd.**D19)**Chintala Rukkamma, W/o. Late Bhushnam,Aged about 67 years, Occ: House Wife. **D20)**ChintalaSrishailam, S/o. Late Bhushnam, Aged about 51 years, Occ: Business,**D21)**Chintaladasaratha, S/o. Late Bhushnam, Aged about 45 years, occ: business,Defendants No. 19 to 21 are R/o. Kondapur village. Serilingampallymandal, Ranga Reddy District.**D22)**ChintalaVenkatesha, S/o. Late Mallesha,Aged about 49 years, Occ: Business. **D23)**ChintalaGovinda, s/o. Late Mallesha, Aged about 44 years, Occ: Business.**D24**)Chintala Shiva Kumar, s/o. Late Mallesha, Aged about 40 years, occ: business,Defendants No. 19 to 24 are R/o. H.No: 12-2-879/1/4, Asifnagar, Hyd.**D25)**ChintalaSivaiah @ shivakumar, S/o. Late Yadaiah, Aged about 47 years, Occ: business.**D26)**Chintala Ramesh, S/o. Late Yadaiah, Aged about 45 years, occ: business.**D27)**ChintalaRaju, s/o. Late Yadaiah,Aged about 42 years, Occ: business,Defendants No. 25 to 28 are R/o. H. No. 12-2-879/1, Asifnagar, Hyd.**D29)** N. Ram reddy S/o. Narayana Reddy,Aged about 59 years, occ: agriculture,**D30)** K. Gal reddy, S/o. Sidda Reddy, Aged about 89 years, Occ: Agriculture, **D31)** T. Venkat Ram Reddy S/o. Late Linga Reddy, Aged about 75 years, Occ: Agriculture,**D32)** Smt. Chandrakala, D/o. Malla Reddy, Aged about 51 years, Occ: House Wife. **D33)** K. Arvind Reddy, S/o. K. Madhava Reddy, Aged about 38 years, Occ: business. **D44)** V. Naresh, s/o. V. Ram reddy, Aged about 39 years, Occ: business,Defendants 29 to 34 are R/o. Plot no. 38, Park View Enclave, Manovikas Nagar, Bowenpally, Secunderabad. **D35)** M/s. KMR Estates & Builder Pvt. Ltd.Represented by.
i)K. Madhava Reddy S/o. Gal reddy, Aged about 71 years, Occ: Business,
ii)D35) Smt. M. Sudha, D/o. Late Venkat Ram Reddy, Aged about 47 years, Occ: business,R/o. Plot No. 8, Park View Enclave, Manovikas Nagar, Bowenpally, Secunderabad
D37) M/s. Vasantha Estates Pvt. Ltd.Rep by Its Managing Director V.V.K. Prasad, S/o. Nageshwararao, Aged about 45 years, Occ: business, O/o. H No. 142, Plot No, 2 & 13, Rao&Raju Colony, Road No. 2, Banjara Hills, Hyd .**D39)** R. Adityareddy, S/o. Rupender Reddy,Aged about 52 years, Occ: Business, R/o. H No. 2-53, Gachibowli Village, SerilingampallyMandal, R.R.District.**D42)** K. Naveen Kumar S/o. K. Nariserao, Aged about 49 years, Occ: Business,R/o. ElamanchiliMandal, West Godavari Dist . **D43)** M. SathyanarayanaYadav S/o. Late M. Sandaiah Aged about 54 years, Occ: Business, R/o. Kondapur Village, Serilingampallymandal & municipality, Ranga Reddy District.
D46) Sri T. Venkatesham S/o. Sri T Jogaiah, Aged about 61 years, Occ: Business R/o. H No: 11-13-672, Haripuri Colony, LB Nagar, Hyd.**D47)** Smt. T. Shoba Rani W/o. Sri. T. Venkatesham Aged about Major, Occ: house wife, R/o. H No: 11-13-672, Haripuri Colony, LB Nagar, Hyd.**D48)** Smt. ChintalaPudiSatyavathi W/o. CH Dorayya Age 71 years, Occ: Housewife,R/o. H No: 2-112, Sobhana Colony, Balanagar, Hyderabad. **D55)** Sri. T. Anjaiah S/o. Sri. Buchanna, Aged about 40 years, Occ: Business, R/o. 2-41/20/2, Srihari Building, 8thBatalian, Kondapur (V), SerilingampallyMandal, R.R. Dist.**D56)** Sri. D. Raju S/o. Sri D. Edaiah, Aged about 34 years, Occ: Business, R/o. 1-112/10, Kondapur (V), Serilingampally Mandal, Ranga Reddy District.**D57)** Sri.DerangulaVishwanath S/o. DerangulaSrinivas, Aged about 23 years, Occ: Student, R/o. H No. 1-112/10, Weaker Section Colony, Kondapur (V), Serilingampally (Mdl), R.R. District.**D66)** Sri R. Chandra KiranVarma S/o. Sri R SatyanaryanaRaju, Aged about 36 years, Occ: Software Engineer, R/o. 653N, Kinsbury Apartment No 706, Chicago Il 60611, Presently Residing at Unit No. 289, Maytas hills Country, Bachupally, Quthbullapur, Hyd.**D69)** Sri N. Narayana S/o. N. Rajaiah, Aged about 70 years, Occ: Agriculture, Tokatta, Bowenpally, Secunderabad.**D70)**Smt S. Nirmala W/o. Sri S. NiranjanGoud, Aged about 41 years, Occ: Housewife, R/o. 8-3-228/926/A, Rahmathnagar, Yousufguda, Hyderabad.**D71)** Sri. Rahul kandada S/o. Dr. VenkataKandada, Aged about 39 years, Occ: Doctor, R/o. H. No: 3-4-759/3/6, Barkatpura, Hyderabad.**D78)** Sri.I. DhanaRaju s/o. Sri. I. SatyanarayanaRaju, Aged about 50 years, Occ: Business, R/o. Flat No. 102, Anasuya Apartments, Kukatpally, Hyderabad.
D79) Mrs. DattaSatyavathi W/o. DattaSanjeevaRaju ged about 68 years, Occ: Housewife, R/o. Mamudula, PemumentlaMandal West Godawari Dist.**D86)** Smt. ItkalaHanumaKumari W/o. Sri.Varakala Krishna Reddy Aged about 36 years, Occ: Not Known R/o. H No. 4-11-575/CS/16, Reddy Colony, Nalgonda District.**D87)** Smt. ItikalaShushmaKumari W/o. Sri.GujjaMadhusudhan Reddy, Aged about 33 years, Occ: Not Known R/o. 27-28, Reddy Colony, Nalgonda District.**D119)** Sri R. VenkataSubba Reddy S/o. Sri. Y. Venkata Reddy, Aged about 34 years, Occ: Agriculture, R/o. D.No.2/192, Kallur, ProddaturTaluq, Kadapa District.**D120)** Sri KayathiNarasimha Reddy S/o. Sri K Nashnma Reddy Aged about 62 years, Occ: Doctor R/o. H No. 1-1-59, Gandhi Nagar, Hyd.**D126)** Smt. K. SampurnaVijaya Lakshmi W/o. Sri. K BasavaSankar, Aged about 49 years, Occ: House Wife, R/o. Plot No 25, No 3, NivyaApts, Vivekananda Nagar Colony, Kukatpally, Hyd.**D127)** Smt. K. Sunitha W/o. Sri. K. Devebder, Aged about 38 years, Occ: House Wife, R/o. H No. 7-1-309/42/B, B.K. Guda, S.R. Nagar, Hyderabad.**D128)** Sri Rajesh Muktumkar S/o. Sri. M. Narayanji, Aged about 47 years, Occ: Business, R/o. H No: 7-1-307/11, Subash Nagar,Sanathnagr, Hyderabad.**D129)** Sri KashinathMuktumkar S/o. Sri. M. Narayanji Aged about 40 years, Occ: Business R/o. H No: 7-1-307/11, Subash Nagar, Sanathnagr, Hyderabad.
D130) Smt. P. Guruvamma W/o. Sri. P. Subbaiah, Aged about 35 years, Occ: House Wife, R/o. H No. 1-57/5/A, Kondapur Village, Serilingampally (Mdl) and Muncipality, R.R. District. **D133**) Mrs. Nadendla Uma W/o. N Niranjan Kumar Aged about 59 years, Occ: House Wife, R/o. 19, Bhagiradhi, Near Afgan ChurchCaloba, Bombay.Maharastra State.**D135)** Sri DuthalaNarasimha Reddy S/o. Sri. D. Obula Reddy, Aged about 52 years, Occ: Business, R/o. Plot No. 7, Balaji Hills, Gayatri Gardens, Nizampet, Hyderabad.**140)** Smt. EedulaKeerthana W/o. Sri.KarraSatheesh Kumar, Aged about 33 years, Occ: House Wife, R/o. H No. 18, G floor, Nagappareddy Layout, KundalaHalli Gate, Bangalore, Karnataka State.**D149)**SmtAdlaSridevi Reddy W/o. Dayasagar Reddy, Aged about 48 years, Occ: NRI (House Wife), R/o. H. No. 3-4-862, Flat No. 302, 3rd floor Harshadama Apts., Barkatpura, Hyderabad., Presently Residing at 100, Bellhaven Ave, Faretleville, GA -30215, U.S.A.
D153) Mrs. Lakshmi NarasuNayakanti W/o. Sri NayakantiNagaraju Aged about 66 years, Occ: House Wife, R/o. Plot No 113, Srinagar Colony, Trimulgheery, Secunderabad.
D154) Sri TimmarajuSarat Chandra Murthy S/o. Late. T SankaraRao Aged about 56 years Occ: Bank Employee R/o. 13-52, Road No. 7 Sri Kodandaramanagar,Dilshuknagar, Hyderabad. **D159)** Mrs. K. Radhika W/o. Mr. VenkataSreedharBabuKakani, Aged about 37 years, Occ: Housewife, R/o. 8-3-167/K/112 & 113/501, Kalyan Nagar, Phase-III, Mothinagar, Hyderabad.**D166)** Mrs. B Sakkubai W/o. Prof. B. HanumanthaRaoAged about 75 years, Occ: House Wife, R/o. OU, BRT Tarnaka, Hyderabad.**D172)** THE ASST REGISTRAR OF CHITS, Office of the registrar of chits. Golkonda Unit III, Hyderabad South, Government of Telangana Rep by Sri. K.V. Ramesh Reddy, S/o. Sri. K. LaxmaReddy, aged about 51 years, Occ: Assistant Registrar of Chits, Golkonda Unit III, Hyderabad South, Hyd. **D174)** Sri I. Chandra Prakash S/o. Late. Sathyam, Aged about 47 years, Occ: Business, R/o. 1-114/1/7, SaiBalaji Arcade, Kondapur Village, SerilingampallyMandal, R. R. District.**D176)** Smt. DasariAparna W/o. Sri DasariHemadri Aged about 46 years, Occ: Employee, R/o. G-5, H No. 7-1-413, Sri Vihar Apartments, Balkampet Road, Ameerpet, Hyd.**D180)** Mrs. K. SubbalakshmiSavita D/o. Prof K Prabhakar Rao Aged about 45 years, Occ: Not Known R/o. Tarpmo Neo 7-14, Ravindra Nagar Colony, IDA, Nacharam, Hyd .**D181)** M. Sai Shiva Rama Prasad S/o. N RamchanderRao Aged about 66 years, Occ: Service R/o. 59, SWD. P.M. Raod, Osmania University, Hyderabad. **D182)** Dr. B Lakshmi Devi W/o. Sri. B. SubbaRao, Age 69 years, Occ: Doctor, R/o. H No. 1-4-27/72/62, Padmashali Colony, Hyderabad.**D186)** Sri. P.V. Murali Krishna, S/o. Sri. P. SrinivasaRao,Aged about 47 years, Occ: Business, R/o. H. No. 32-26-35/4, Machavaram, Krishna Dist.**D189)** Sri.KosarajuLakshman S/o. Late. Dr. K. Reddiah, Aged about 52 years, Occ: Business, R/o. Flat No. E-206, KirthiApratments, Yellaraddiguda, Ameerpet, Hyd.**D193)** Sri. K. Sridhar S/o. Late K. ManikyaRao, Aged about 47 years, Occ: Business, R/o. Flat no. 202, H. No. 1-1-8, Mohan Nagar, Kothapet, Hyderabad.**D195)** Sri S. Surendra Kumar Reddy S/o. Sri. S. Venkat Ram Reddy, Aged about 43 years, Occ: Service, R/o. H. No. 51/170, NGO'S Colony, Ward No.18, Rayachoti, Kadapa District.**D202)** Smt. T. Chiranjeevi W/o. Sri. V. Ratna Reddy, Aged about 55 years, Occ: House Wife, R/o. 264, Salarjung Colony, Hyd.**D203**) Mrs. K sailaja S/o. Gopaiah Aged about 55 years, occ: Not Known R/o. K SatyaprasadDept of Botany Osmania University, Hyd.**D204)** Sri.KandukuriKarunakar Reddy S/o. Puchi Reddy, Aged about 38 years, Occ: Software Engineer, R/o. H No. 8-3-169/138/105, satyam apartments, Siddartha Nagar, Hyderabad.**D205)** Smt. KandukuriVijaya Lakshmi W/o. K. Karunakar Reddy, Aged about 38 years, Occ: Housewife, R/o. H No. 8-3-169/138/105, Satyam Apartments, Siddartha Nagar, Hyderabad.**D206)**AashishVemulaPalliChaudhary S/o. Dr. Madhan Mohan Rao.Aged about 22 years Occ; Not Known R/o. Plot no 942, Road No 46, Jublee Hills, Hyd.**D207)** Sri.GuttaBasavaiah S/o. Sri.GuttaVenkateswaraRao, Aged about 54 years, Occ: Private Serive, R/o. Flat No. 301, V.N. Rao Residency, Street no.6, VidyaBagar, Hyderabad - 44.**D208)** Sri V. Srinivas Reddy S/o. Sri V. Narayana Reddy Aged about 58 years, Occ: Busineess, R/o. Somarampet Village, EllanthakuntaMandal, Karimnagar District.**D209)** Sri.SuneelMaddirala S/o. M. Thimma Reddy, Aged about 49 years, Occ: Software Engineer, R/o. H No. 2-1-302/2/A, Street No. 12, Nallakunta, Hyd.**D212)** Sri. E Surya Chandra Rao S/o. Sri VeeraRaghavuluAged about 60 years, Occ: Service, R/o. Srinivasa Colony (West) Hyderabad.**D213)** Smt. K. Chadravathy W/o. Dr. K SubbaRao, Aged about 72 years, Occ: business, R/o. Flat No. S-1, PushapaAprtments, Plot No. 16, Madhuranagar, Hyderabad.**D216)** Sri Gudoor Anil Kumar S/o. G. Narsi Reddy, Aged about 45 years, Occ: Software Engineer, R/o. H No. 8-40, Gouthamnagar, Konark Theatre Road, Dilsukhnagar, Hyd.**D219)** Sri M. Jagan Mohan S/o. M. Krishnaiah, Aged about 58 years, Occ: Govt. Service, R/o. Flat No 205, H No. 3-6-532/1/b, Keerthi Kuteer, Street No.5, Himayathnagar, Hyderabad.**D220)** Smt. K. ArunaKumari W/o. M. Jagan Mohan, Aged about 53 years, Occ: House Wife, R/o. Flat No 205, H. No. 3-6-532/1/b, Keerthi Kuteer, Street No.5, Himayathnagar, Hyd.**D221)** Mr. M. Ruthvik S/o. M. Jagan Mohan, Aged about 24 years, Occ: Student, R/o. Flat No 205, H. No. 3-6-532/1/b, Keerthi Kuteer, Street No.5, Himayathnagar, Hyderbad.**D222)** Mr. M. Rushi S/o. M. Jagan Mohan, Aged about 21 years, Occ: Student, R/o. Flat No 205, H. No. 3-6-532/1/b, KeerthiKuteer, Street No.5, Himayathnagar, Hyderabad.

Please take notice that, the plaintiffs in O.S.No.467 Of 2017, on the file of the VI Addl District Judge, Ranga Reddy District At: Kukatpally, filed a suit for Partition and Separate Possession against you and other defendants, wherein the Hon'ble Court was pleased to ordered publication to serve the summons to you and the same is posted to 22-01-2024 at 10.30 AM, for the appearance of you the above stated defendants,as such make it convenient to appear before the Hon'ble court, if you fail to appear before the Hon'ble court the matter will be decided on merits. Hence the Notice

(By order of the Court)
M/S. M. ROOPENDER
ADVOCATES
O/o. H.No. 2-2-1137/8/12, New Nallakunta, Hyderabad

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | జనవరి 12, 2024 | www.navatelangana.com

శ్రీశైలం మల్లన్న సన్నిధిలో నగర నర్తకీమణులు ప్రదర్శన

నవతెలంగాణ-కల్చరల్

శ్రీ త్యాగరాయ గానసభ నాట్య శిక్షణాలయం నృత్య గురువు శ్రీ సాయి నటరాజ అకాడెమీ స్థాపకురాలు తులసి శిష్య బృందం నమిక, సహస్ర, మాలవిక, ఉద్విత,భావన లక్ష్మీ ప్రసన్న, తదితరులు ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలోకూచిపూడి శైలిలో నాట్య అంశాలు నర్తించారు.





మహిళలకు స్ఫూర్తి ప్రదాత సరోజినీ దేవి

- అధికార భాషా సంఘం పూర్వ చైర్మెన్ మంత్రి శ్రీదేవి

నవతెలంగాణ-కల్చరల్

చిన్న నాటనే ఝాన్సి లక్ష్మీ బాయి వంటి మహిళా పోరాట యోధుల జీవితచరిత్రలతో ప్రేరణ పొంది అనంతరం గాంధీజీ పిలుపుతో దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న సరోజినీ దేవి నేటి మహిళలకు స్ఫూర్తి ప్రదాత అని అధికార భాషా సంఘం పూర్వ చైర్మెన్ మంత్రి శ్రీదేవి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బా రావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో జరుగుతున్న దశాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా సరోజినీ నాయుడు సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ ఆనాడే కుల రహిత సమాజం కోసం కృషి చేసిన సరోజినీ దేవి. తాను ఇతర కులం వారిని వివాహం చేసుకోని ఆదర్శంగా నిలిచారని వివ రించారు.



గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో ముందు వరసలో నిలిచిన సరోజినీ తాను వ్యతిరేకించిన అంశాలను నిర్భయంగా నెహ్రూ వంటి వారితో చర్చించ గల ధీరోదాత్త మహిళ అన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై కథక్ కళా కారుడు అంజిబాబు, కవి చిక్క రామ దాసు , గీతా దేవి పాల్గొన్నారు.

జేసుదాసు గళంలో సమ్మోహన శక్తి



నవతెలంగాణ-కల్చరల్

యేసు దాసుగళంలో సమ్మోహన శక్తి ఉందని ప్రముఖు లు అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఎస్. బి.ఐ. సహకారంతో శ్రీ కృష్ణ స్వర రాగ ప్రవంతి నిర్వహణలో పద్మ విభూషణ్ డాక్టర్ కె. జె.యేసు దాసు 84 వ జన్మ దిన సందర్భంలో వై.ఎస్.రామకృష్ణ సహా గాయనీ మణులతో కలసి ఏక గల యుగళ గీతాలు మధురంగా ఆలపించారు. అమృతం తాగిన వాళ్ళు దేవతలు, దారి చూపిన దేవతా, హరి నివాసనం, వంటి పలు గీతాలను రామకృష్ణ ఆలపించారు. లలిత అఖిల ఇందు నయన తుషార తదితరులు యుగళ గీతాలలో పాలు పంచుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఎస్.బీ.ఐ. ఉన్నతాధికారి, అన్నమాచార్య సంకీర్తనల విశ్లేష కుడు వెంకట్ గరికపాటి, వంశీ రామరాజు, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్, బృందావనం సుబ్రహ్మణ్యం, శ్రీ రామ చంద్రశేఖర్ తదితరులు పాల్గొని రామకృష్ణ గళం లో మాధుర్యం యేసు దాసు కు సామీప్యంలో ఉందని అభినందించారు ఈ సందర్భం గా డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు రాజ గోపాల్ దంపతులను అతిథులు సత్కరించారు.

జగద్గిరిగుట్ట కురుమ సంఘం నూతన కమిటీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ కురుమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.నరసింహులు కురుమ, ఉపాధ్యక్షులుగా కె.ఐలయ్య కురుమ, శేఖర్ కురుమ,ప్రధాన కార్యదర్శిగా డి.మల్లేష్ కురుమ,సంయుక్త కార్యదర్శిగా కె.భద్రయ్య కురుమ, సహాయ కార్యదర్శిగా రాములు కురుమ, రాజు కురుమ, కోశాధికారిగా వెంకటేష్ కురుమ, సలహాదారులుగా బి.శ్రీధర్ కురుమ సి.వెంకటేష్ కురుమ సిహెచ్.సిద్ధులు కురుమ, కార్యవర్గ సభ్యులుగా బి.లలిత కురుమ, కె.స్వప్న కురుమ, అంజయ్య కురుమ,నర్సింహ కురుమ,విజయ్ కురుమ,వేణు కురుమ,రమేష్ కురుమ,కిరణ్ కురుమ,బీరయ్య కురుమ, నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మగ్దూం నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద వారు కలిశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

జానపద పాటల అసమాన గాయని అనసూయ

- సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ

నవతెలంగాణ-కల్చరల్

జాన పద గీతాలను ఆకాశవాణిలో తన గళంలో పరవళ్లు తొక్కించిన అసమాన గాయని అనసూయా దేవి అని ప్రముఖ సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. రవీంద్ర భారతి లోని పైడి జైరాజ్ మినీ ఆడిటోరియంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దీపాంజలి సంస్థ నిర్వాహణలో సీతారత్నకర్ రూపకల్పన చేసిన అసమాన అనసూయ డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అశోక్ తేజ పాల్గొని అనసూయ జానపద సాహిత్య ప్రచారం కోసం చేసిన కృషిని కొనియాడారు .సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ మాట్లాడుతూ విఖ్యాత గీత కర్త దేవులపల్లి కృష్ణ శాస్త్రికి మేనకోడలు కాగా అనసూయ లలిత గీతలు మధురం గా గానం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గాయని



వేదవతి ప్రభాకర్ నుసీతా రత్నాకర్ ను ప్రముఖ నాట్య గురువు రత్న పాపను అతిథులు సత్కరించారు. వేదిక పై సాహితీవేత్త వోలేటి పార్వతీశం, సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, రచయిత్రి ఇనంపుడి శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సంస్థ స్థాపకురాలు డాక్టర్ దీపికా రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు.

సాహిత్య సృజన సులువు కాదు : పద్మజ

నవతెలంగాణ-కల్చరల్

కథ నవల కవిత అనువాదం వంటి ప్రక్రియల సృజన సులువు కాదనీ, రచయిత రాసిన సాహిత్య ప్రచురణకు కూడా కష్టపడాలనీ నగర కేంద్ర గ్రంథాలయం సంస్థ కార్యదర్శి పద్మజ అన్నారు. వట్టికోట ఆళ్వారుస్వామి నగర కేంద్ర గ్రంథాలయంలోని సమావేశ మందిరంలో తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో బాల గంగాధరయ్య రచించిన భాను తేజం నవలను తెలుగు రాజ్యం నూతన కాలమాని(క్యాలెండర్) ను పద్మజ ఆవిష్కరించి మాట్లాడారు తెలుగు భాషా సంస్కృతుల ప్రాచుర్యాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు తెలుగు తేజం కృషి చేయాలని కోరారు. కవి రఘు శ్రీ భాను తేజం నవల పిల్లలకు మంచి సూర్తినిస్తుందని, పెద్దలకు ఆలోచనలు రేకెత్తిస్తుందని వివరించారు. తెలుగు తేజం



స్థాపకుడు గోపరాజు రవికుమార్ సంస్థ లక్ష్యాలు వివరించారు. కవి కనకాచారి నిర్వాహణలో ఉచిత బస్ సౌకర్యం మహిళల ఆత్మ గౌరవం అంశం పై కవి సమ్మేళనం జరిగింది. డాక్టర్ కొదటి అరుణ సురేష్, జెగ్గన శ్రీనివాస్ రావు, బోల్లిముంత, యువ నర్తకి అర్చెన్‌లను అతిథులు సత్కరించారు.

అయ్యప్ప స్వాములతో ఇరుముడి కార్యక్రమం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజుల రామారం డివిజన్ పరిధి రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ ప్రాంతంలో గల శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం లో సంఘ సేవకులు అనుపోజు సోమేశ్వరరావు గురుస్వామి 23వ సారి (అయ్యప్ప స్వామి మాల ధారణ)108 రోజులు దీక్షలో తన సన్నిధానం లో అయ్యప్ప స్వాములతో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సోదరుడు రావుల రావుల రాజన్న, బోరబండ మాజీ కార్పొరేటర్ లక్ష్మణ్ గౌడ్, లతోపాటు గాజులరామారం డివిజన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, విశ్వకర్మ అధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కాలనీ అధ్యక్షులు నారాయణ, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్, ల్యాబ్ శ్రీనివాస్ గురుస్వామి, రాంబాబు స్వామి, జుగ్ను రమేష్ బాబు, భాస్కర్, కోటేశ్వరరావు, లోకేష్ మహిళలు పాల్గొన్నారు.



సదరన్ ఓటీటీ ప్యాక్ పరిచయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోని ప్రముఖ హెూమ్ ఇంటర్నెట్ స్టార్టప్, బెంగళూరు, హైదరాబాద్, మంగళూరు, గుంటూరు, విజయవాడ లాంటి దక్షిణాది నగరాల్లోని ఆధునిక వినోద ప్రియుల కోసం 'సదరన్ ఓటీటీ ప్యాక్'ని పరిచయం చేసింది. విభిన్న వినోద ఎంపికలతో పాటు హై-స్పీడ్ ఇంటర్నెట్ కోసం పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు ప్రతిస్పందనగా, ఈ ప్లాన్ ఓటీటీ ప్లే భాగస్వామ్యంతో ఆశ, సన్ ఎన్ఎక్స్‌టీ, రాజ్ డిజిటల్ టీవీ, ఈటీవీ, నమ్మ ఫ్లిక్స్ సహా 400 ఎంబీపీఎస్, 17 ప్రీమియం ఓటీటీ, వివిధ రకాల 300కు పైగా లైవ్ టీవీ ఛానెళ్లను అందిస్తుంది. ఈ సందర్భంగా వరుణ్ పస్రిచా, సీఓఓ, ఎక్సైటెల్ మాట్లాడుతూ 'ఎక్సైటెల్‌లో ఇంటి వినోదాన్ని పునర్నిర్వచించడంలో మేం ముందంజలో ఉన్నాం. నేడు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మరిన్ని ప్రాంతాల్లో భాషలు, సంస్కృతుల గొప్ప చిత్రాల కోసం రూపొందించబడిన భారతదేశపు మొదటి దక్షిణాది ప్లాన్‌ను అందించడం పట్ల మేం సంతోషిస్తున్నాం. హెూమ్ బ్రాడ్‌బ్యాండ్, కేబుల్ టీవీ అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్‌కు ప్రతిస్పందనగా, మేం నిర్బంధ డీటీహెచ్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఖరీదైన యాడ్-ఆన్‌ల యుగానికి ముగింపు పలుకుతున్నాం' అని తెలిపారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,830	6	120
22 క్యారెట్లు	57,600	6	100
కిలో వెండి	77,500	-	---



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	85
రిటైల్ (లైవ్)	రూ.	107
స్కిన్‌తో	రూ.	155
స్కిన్‌లెస్	రూ.	177

ధరణి రిపేరు షురూ!

సచివాలయంలో కమిటీ తొలి భేటీ

- సమస్యల శాశ్వత పరిష్కారంపై ఫోకస్
- సమాచార సేకరణ తర్వాత నివేదిక
- పెండింగ్‌లో 2.31 లక్షల దరఖాస్తులు
- డిజిటల్ సంతకం కోసం 1.8 లక్షల ఎకరాల భూములు
- 130 రకాలకుపైగా రెవెన్యూ సమస్యలు

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

ధరణితో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవస్థలోని లోటుపాట్లను సవరిస్తూ, భూ సమస్యలకు తక్షణ, శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల నిపుణుల కమిటీ తొలి సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది.

చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) మెంబర్ కమిషనర్ నవీన్ మిట్టల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రేమండ్ పీటర్, ప్రముఖ న్యాయవాది సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్‌లతో కూడిన కమిటీ ధరణి అమలవుతున్న తీరు, విధి విధానాలను అధికారులను అడిగి తెలుసుకుంది. ఏ మాడ్యూల్‌లో ఎన్ని దరఖాస్తులొచ్చాయని ఆరా తీసింది. కోర్టు పరిధిలో ఉన్న భూములు, పీవోబీ జాబితాలో ఉన్న భూముల వివరాలను గ్రామం, మండలాల వారీగా సేకరించనున్నారు. ధరణికి ముందు, తరువాత ఉన్న అసైన్డ్ భూమి, భూదాన్, ఎండోమెంట్, వక్ఫ్ భూములు, పీవోబీ, ప్రభుత్వ భూములు, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలపై సమావేశంలో చర్చించారు.

పెండింగ్‌లో 2.31 లక్షలు దరఖాస్తులు

రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం 1 నుంచి 33 వరకు టెక్నికల్ మ్యాడ్యూల్స్ (టీఎం) ఉన్నాయి. ఈ మాడ్యూళ్లలో పరిష్కారం కోసం చేసుకున్న 2.31 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 1.8 లక్షల ఎకరాల భూములకు సంబంధించి డిజిటల్ సంతకాల (డీఎస్) కోసం భూ యాజమానులు ఎదురు చూస్తున్నారు. ధరణి పోర్టల్ అమల్లోకి రాకముందు 75 రకాల భూ సమస్యలుంటే, ధరణి వచ్చాక ఆ సమస్యల సంఖ్య 130కి పెరిగాయనే విమర్శలున్నాయి. సాదా బైనామా కోసం 9.5 లక్షల దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్‌లో ప్రస్తుతం అవకాశం లేదు.

అమల్లోకి తెచ్చిన ఆర్వోఆర్-2020 చట్టంలో చిన్నపాటి సవరణ చేస్తే సాదాబైనామా కోసం నిరీక్షిస్తున్న లక్షలాది మందికి ఊరట లభిస్తుంది. ప్రస్తుతం ధరణి ఆన్‌లైన్‌లో నమోదైన భూముల వివరాలు, యాజమానుల పేర్లు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలకు సంబంధించిన సమాచారానికి పూర్తి స్థాయి బాధ్యులు ఎవరన్న ప్రశ్న తలెత్తున్నది. వీటికి సంబంధించిన మాన్యువల్ రికార్డులు లేకపోవడంతో ఎప్పుడైనా ఈ సమస్యలు రావచ్చని నిపుణులు అంటున్నారు. ఒకరి భూమి మరో వ్యక్తిపై నమోదై పట్టాదారు పాస్ పుస్తకం పొందితే.. ఆ పాస్‌పుస్తకాన్ని రద్దు చేసే అధికారం ఏ అధికారికీ లేదు. బాధితుడు కేవలం కోర్టుకెళ్లి తేల్చుకోవాల్సి ఉంటుంది.

చిన్న సమస్యకూ ఇబ్బందులే

భూమికి సంబంధించిన సర్వే నెంబరు మిస్సింగ్, ఎక్స్‌టెన్షన్ కరెక్షన్ తదితర చిన్న సమస్యలకు కూడా ఫైలు సీసీఎల్ఏ వరకు వెళ్లాల్సి వస్తోంది. డిజిటల్ పాస్‌బుక్ మొదటి పేజీలో తప్పులు సరిచేయించుకోవాలంటే కలెక్టర్‌ను ఆశ్రయించాలి. ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లను సరిచేయించుకునేందుకు యజమానులు నెలల తరబడి అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అంతేకాకుండా ప్రతి సమస్య పరిష్కారానికీ దరఖాస్తు చేసేటప్పుడు చార్జీలు చెల్లించాల్సి వస్తోంది.రెవెన్యూ రికార్డులను కంప్యూటర్‌లో అప్‌డేట్ చేసేటప్పుడు ప్రభుత్వం చేసిన తప్పులను వారే సరిదిద్దాలే తప్ప తామెందుకు రుసుము చెల్లించాలని యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఉన్న ఇబ్బందులకు తోడు ఈ ఫీజులతో తమపై ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధరణి వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారు

కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి



గత ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారని కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి విమర్శించారు. గురువారం సచివాలయంలో కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ధరణి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిందనీ, ఆ క్రమంలోనే అధికారం చేపట్టిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సమస్యలపై దృష్టి సారించారని తెలిపారు. రికార్డులు తప్పుల తడకగా ఉండటం వల్ల రుణాలు తీసుకోవడంతో పాటు రైతులు తమ భూములను అమ్ముకునేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. కేంద్రం భూసర్వే కోసం రూ.83 కోట్లు మంజూరు చేసినా రాష్ట్ర సర్కార్ ఎలాంటి సర్వే చేపట్టలేదని అన్నారు. పక్కనున్న ఏపీ సైతం భూసర్వే, డిజిటలైజేషన్, టైటిల్ గ్యారంటీలను చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.తాము రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రైతులతో పాటు అన్ని పక్షాల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. సాధ్యమైనంత తొందరగా కమిటీ నివేదిక అందిస్తుందనీ, ఆలస్యం అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకునేందుకు వీలుగా మధ్యంతర నివేదికను అందిస్తామని వెల్లడించారు. ధరణి పోర్టల్ నిర్వహణపై కూడా సమీక్షించనున్నట్టు ఆయన తెలిపారు. కమిటీ కోసం సీసీఎల్ఏలో కార్యాలయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రెండో సమావేశం ఈ నెల 17న జరగనుందని చెప్పారు.

గూగుల్‌లో మళ్లీ ఉద్వాసనలు..



న్యూయార్క్ : సెర్చింజన్ దిగ్గజం గూగుల్‌లో మళ్లీ ఉద్యోగులపై వేటు పడనుంది. ఏఐ డివిజన్‌లో ఉద్యోగుల ను ఇంటికి పంపించడానికి కసరత్తును ప్రారంభించింది. 2023లో టెక్ కంపెనీల్లో భారీగా ఉద్యోగాలు ఊడగా .. 2024 లోనూ గూగుల్, అమెజాన్ మరోమారు వేటు వేయనుందనే రిపోర్టులు టెకీలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. తాజాగా అల్ఫాబెట్ యాజమాన్యంలోని ఫిట్‌బిట్ సహ వ్యవస్థాపకుడు జేమ్స్ పార్క్, ఎరిక్ ఫ్రైడ్‌మాన్ సహా వందలాది ఉద్యోగులను గూగుల్ తొలగిస్తోంది. అదే విధంగా అగ్మెంటెడ్ రియాలిటీలో కూడా వంద లాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించడానికి కసరత్తు ప్రారంభించింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ, వ్యయ నియంత్రణ వ్యూహంలో భాగంగా తొలగిం పులు చేపడుతుంది. హార్డ్‌వేర్ డివిజన్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ బృందాల్లోని ఉద్యోగుల సంఖ్యలో కోత పెట్టనుంది. వాయిస్ ఆధారిత గూగుల్ అసిస్టెంట్, ఎఆర్ హార్డ్‌వేర్ టీం, కంపెనీ సెంట్రల్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్‌లో పనిచేసే వారిపై ప్రభావం పడనుందని తెలుస్తోంది. ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌లోనూ ఎంజిఎం స్టూడియో విభాగంలోని ఉద్యోగులు ఆందోళనలో పడ్డారు. ఇందులోని వందలాది మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో, ఎంజిఎం స్టూడియో విభాగం నుంచి వందల మంది ఉద్యోగులను తొలగించడానికి కసరత్తు జరుగుతోంది.

భారతదేశంలో షవోమి రెడ్‌మి నోట్ 13 సిరీస్‌ను సూపర్ పవర్డ్

నవతెలంగాణ-హైదరాబాద్ : తన ప్రీమియం ఆఫర్‌తో స్మార్ట్‌ఫోన్ రంగాన్ని మళ్లీ పునర్నిర్వచిస్తూ, గ్లోబల్ టెక్నాలజీ బ్రాండ్ షవోమి, భారతీయ మార్కెట్లో రెడ్‌మి నోట్ 13 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. రెడ్‌మి నోట్ సిరీస్‌లో నిరంతరం సరిహద్దులను ఏర్పాటు చేసే వారసత్వాన్ని పెంపొందిస్తూ, రెడ్‌మి నోట్ 13 ప్రోం 5జి మరియు రెడ్‌మి నోట్ 13 ప్రో 5జి తమ స్మార్ట్‌ఫోన్ సామర్థ్యాలను పెంచుకోవాలనుకునే వారి కోసం, లీనమయ్యేలా చేసే డిస్‌ప్లే, ఫ్లాగ్‌షిప్-స్థాయి కెమెరా, సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్, సొగసైన డిజైన్ తదితరాలతో ప్రీమియం, ప్రో-లెవల్ ఫీచర్లను అందిస్తుండగా, ఇది ఇప్పటి వరకు అత్యంత పల్సని రెడ్‌మి నోట్‌గా నిలువనుంది. రెడ్‌మి నోట్ 13 ప్రోం+ 5జి 8జిబిం256జిబి వేరియంట్‌కు రూ.29,999, 12జిబిం256జిబి మోడల్‌కు రూ.31,999 మరియు 12జిబిం512జిబి వెర్షన్‌ను రూ.33,999, అందుబాటులో ఉన్న ఆఫర్‌లతో సహా సమర్థవంతమైన ధరతో అందిస్తోంది.

2024 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లను ప్రకటించిన NIIT విశ్వవిద్యాలయం

నవతెలంగాణ-హైదరాబాద్ : నాలెడ్జ్ సొసైటీలోని అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ఉన్నత విద్య మరియు అభ్యాసంలో ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో స్థాపించబడిన ఫ్యూచర్ విశ్వవిద్యాలయం, NIIT విశ్వవిద్యాలయం, 2024 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లను ప్రకటించింది. ముందస్తు అడ్మిషన్లు విద్యార్థులకు భవిష్యత్తు-సిద్ధమైన కెరీర్‌లను అందించడానికి రూపొందించిన కొత్త-యుగం ప్రోగ్రామ్‌లలో తమ స్థానాన్ని పొందేందుకు అవకాశాన్ని అందిస్తాయి. NIIT యూనివర్శిటీలో ముందస్తు ప్రవేశాన్ని పొందడం ద్వారా, 12వ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా తమ బోర్డు పరీక్షలకు సిద్ధమవుతారు. భవిష్యత్తులో పని చేసే ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యం అందించడానికి రూపొందించబడిన సైబర్ సెక్యూరిటీలో బిటెక్, మరియు ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వంటి కొత్త-యుగ ప్రోగ్రామ్‌లకు ఇప్పుడు అడ్మిషన్‌లు తెరవబడ్డాయి.

హైకోర్టును తరలించొద్దు | హైకోర్టు పరిరక్షణ సమితి

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

హైకోర్టు తరలించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైకోర్టు పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లోని సోమాజీ గూడ ప్రెస్‌క్లబ్‌లో హైకోర్టు పరిరక్షణ సమితి ప్రతి నిధులు, న్యాయవాదులు మల్లేశ్ యాదవ్, శారద గౌడ్, పొలాస శంకర్, నరేష్ తదితరుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హైకోర్టు తరలింపు అంశం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయమని అభ్యంతరం వ్యక్తం చేశారు. బార్ కౌన్సిల్ జనరల్ బాడీ మీటింగ్‌లో తరలింపునకు ఆమోదం లభించ లేదని తెలిపారు. పేద న్యాయవాదులకు ఈ తరలిం పుతో ఇబ్బందులున్నాయని చెప్పారు. అక్కడ జీవన వ్యయం కూడా ఎక్కువనీ, దాన్ని భరించలేరని తెలి పారు. దీనికి తోడు వ్యవసాయ విశ్వవిద్యాలయ పర్యా వరణం విధ్వంసం చేయడం తగదని అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని లోయర్ కోర్టుల పరిస్థితి ఏంటని? ప్రశ్నించారు. అందరితో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పరిశోధనకు అనువైన భూమిని హైకోర్టు కోసం ఉపయోగించుకోవడం తగదని హితవు పలికారు. హైకోర్టు పరిరక్షణ కోసం తరలిం చేందుకిచ్చిన జీవో 55ను వెనక్కి తీసుకునేంత వరకు ప్రజాస్వామ్యయుతంగా తమ పోరాటాన్ని కొనసాగిం చాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ వాసుదేవ రావు, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, బార్ కౌన్సిల్ సభ్యులు భార్గవ్, మేధా వులు, ప్రొఫెసర్లు, పర్యావరణవేత్తలు, న్యాయవాదు లు, విద్యార్థి, ప్రజా, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకివ్వొద్దు

55 జీవోను వెంటనే రద్దు చేయాలి

- యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట విద్యార్థుల ఆందోళన
- వరంగల్‌లోనూ నిరసన

నవతెలంగాణ-రాజేంద్రనగర్



అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వొద్దని, 55 జీవోను వెంటనే రద్దు చేయాలంటూ యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట విద్యార్థుల ఆందోలన కొనసాగుతోంది. గురువారం వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన హైకోర్టు భవన నిర్మాణానికి కేటాయిస్తూ 55 జీవో విడుదల చేశారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. గురువారం పరిపాలన భవనం ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ప్రభుత్వం కేటాయించడం దారుణమన్నారు. ఈ యూనివర్సిటీలో 300కు పైగా పక్షి జాతులు, 90కి పైగా వివిధ రకాల ఔషధ మొక్కలు ఉన్నాయని, ఇప్పుడు ఈ స్థలం హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తే వాటి ఉనికికే ప్రమాదం అన్నారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే ఈ యూనివర్సిటీ భవిష్యత్‌లో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే 55 జీవోను వెనక్కి తీసుకొని, హైకోర్టుకి మరో చోట భూమి కేటాయించాని డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల నిరసనకు యూనివర్సిటీ ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

వరంగల్‌లోనూ ఆందోళన

హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన వంద ఎకరాలను రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించడాన్ని వ్యవసాయ కళాశాల విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవో 55ను రద్దు చేయాలని వరంగల్ ఆరేపల్లిలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వ్యవసాయ పరిశోధనలకు విఘాతం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. వారిద్దరి పదవీ కాలం 2027 నవంబర్ 30వ వరకు ఉంది. ప్రస్తుతం శాసనసభ్యుల బలాబలాలను బట్టి చూస్తే కాంగ్రెస్‌కు మెజార్టీ ఉంది. రెండు స్థానాలకు విడివిడిగా ఎన్నికలు జరుగుతుండటంతో అవి కాంగ్రెస్‌కే దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ కసరత్తు

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంతో అభ్యర్థులపై కాంగ్రెస్ కసరత్తు ప్రారంభించింది. ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటా, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ ఫోకస్ పెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లేటప్పటికి కొన్ని నామినేటెడ్ పదవులకు నేతలను ఎంపిక చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా నెలకొంది. మొత్తంగా ఆరుగురు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులకు ప్రకటించాల్సి ఉన్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులకు మంత్రి పదవులు దక్కుతాయన్న ప్రచారంతో ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. పార్టీ సీనియర్ నేతలు జి చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, అద్దంకిదయాకర్, బెల్లయ్యనాయక్, సంపత్‌కుమార్, పటేల్ రమేష్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్, ఫిరోజ్‌ఖాన్, వేం నరేందర్‌రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా జరగనున్న ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించనున్నట్టు తెలిసింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు ఏదో ఒక రంగంలో సేవ చేసే వారికి ఇవ్వాల్సి ఉన్నది. అందులో టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం, విద్యావేత్త జాఫర్ జావిద్, మస్కతి, అజరుద్దీన్ తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

వరుసగా మూడో సంవత్సరం 'నెం.1 గ్లోబల్ డెస్టినేషన్'గా నిలిచిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్ : ట్రిప్ ఎడ్వైజర్ ట్రావెలర్స్ ఛాయిస్ బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ డెస్టినేషన్ అవార్డ్స్‌లో అపూర్వమైన రీతిలో వరుసగా మూడవ సంవత్సరానికి దుబాయ్ నంబర్.1 గ్లోబల్ డెస్టినేషన్ ర్యాంకింగ్‌ను పొందింది. తద్వారా ఈ మైలురాయిని సాధించిన మొదటి నగరంగా అవతరించింది.దుబాయ్ యొక్క తాజా అత్యుత్తమ అంతర్జాతీయ ర్యాంకింగ్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ట్రావెల్ గైడెన్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ట్రిప్ ఎడ్వైజర్? తన ట్రావెలర్స్ ఛాయిస్ అవార్డ్స్ 2024లో : బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ డెస్టినేషన్స్ ప్రకటించింది. ట్రిప్ ఎడ్వైజర్ కమ్యూనిటీలోని మిలియన్ల మంది గ్లోబల్ ప్రయాణికుల సమీక్షల ఆధారంగా ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన విజేతల కారణంగా ఈ ప్రశంస మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఏథర్ 450S ఎలక్ట్రిక్ స్కూటర్ ధర ఇప్పుడు రూ.1,09,000గా ఉంది

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు ఏథర్ ఎనర్జీ, తన ఎంట్రీ వేరియంట్ స్కూటర్ - 450%ూ% కోసం నూతన ధరలను ప్రకటించింది. స్కూటర్‌ను మరింత ఎక్కువ మంది వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు బెంగుళూరులో రూ.1,09,000 మరియు ఢిల్లీలో రూ.97,500 ప్రారంభ ధరకు ఏథర్ 450Sని ఏథర్ అందిస్తోంది. ఏథర్ అత్యధికంగా విక్రయించిన 450 ప్లాట్‌ఫారమ్‌పై నిర్మించిన 450Sను 125CC పెట్రోల్ స్కూటర్, కేటగిరీ-లీడింగ్ టార్క్ మరియు యాక్సిలరేషన్, భారతదేశపు మొట్టమొదటి డీప్ వ్యూ డిస్‌ప్లే డ్యాష్‌బోర్డ్, 5 సంవత్సరాల బ్యాటరీ వారంటీ తదితరాలను ఈవీ (EV) స్కూటర్‌లతో పోలిస్తే సెగ్మెంట్-లీడింగ్ పనితీరును, సాంకేతికతను అందిస్తుంది

'ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఈ టెలిప్లే ఆకట్టుకుంటుంది : సోహైలా కపూర్

నవతెలంగాణ-హైదరాబాద్ : విభజన ... విలువైన జీవితాల నష్టం మరియు తరాల గాయం యొక్క జ్ఞాపకాలను తిరిగి తెస్తుంది. ప్రఖ్యాత నటుడు, థియేటర్ డైరెక్టర్ మరియు నాటక రచయిత సోహైలా కపూర్ కుటుంబం కూడా దీని ప్రభావం చూసింది . ఆమె సోదరుడు, చిత్రనిర్మాత శేఖర్ కపూర్ ఒకసారి తన తల్లి తన పిల్లల ప్రాణాలను కాపాడటానికి విభజన సమయంలో రైలులో చనిపోయినట్లు నాటకం ఆడిందని వెల్లడించారు. మహేశ్ దత్తాని యొక్క ప్రశంసలు పొందిన నాటకం, 'వేర్ డిడ్ ఐ లీవ్ మై పర్దా'లో విభజన నుండి బయటపడిన సోహైలా దాని ఇతివృత్తం తో తనను తాను చూసుకున్నారు. ఈ జీ థియేటర్ టెలిప్లే ఇప్పుడు తెలుగులో అందుబాటులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ, "దక్షిణాది బలమైన సాంస్కృతిక ఉనికిని కలిగి ఉన్నందున ఈ నాటకం ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలలో ఆకట్టుకుంటుంది. మంచి పని భారతదేశ వ్యాప్తంగా ప్రసారానికి అర్హమైనది, మరియు ఈ నాటకం దానికి నిదర్శనం.కళల పట్ల ఆసక్తి ఉన్నవారి జీవితాల్లో థియేటర్ ఎల్లప్పుడూ సంబంధితంగా ఉంటుంది" అని అన్నారు.

బాదంపప్పుల ఆరోగ్యకరమైన ట్విస్ట్‌తో హార్వెస్ట్ సీజన్‌ను వేడుకగా జరుపుకోండి!

నవతెలంగాణ-హైదరాబాద్ : హార్వెస్ట్ ఫెస్టివల్ భారతదేశంలో ఒక ముఖ్యమైన వేడుక, ఇది దేశవ్యాప్తంగా విభిన్న సంప్రదాయాలతో గుర్తించబడుతుంది. పంటల సమృద్ధికి కృతజ్ఞతా పూర్వకంగా మరియు రైతులు మరియు కమ్యూనిటీ ల సమిష్టి ప్రయత్నాలలో సంతోషించాల్సిన సమయంగా ఇది నిలుస్తుంది. భారతదేశంలో మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల వ్యాప్తిని పరిగణనలోకి తీసుకుంటే, ఈ వేడుకలను ఆరోగ్యకరమైనదిగా చేయడం చాలా కీలకం. అందువల్ల, ఈ పంట పండుగ, మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు సంప్రదాయ స్వీట్‌లను బహుమతిగా ఇవ్వడానికి బదులుగా, వివిధ రకాల బాదం పప్పులను పంచుకోవడం గురించి ఆలోచించండి. బాదం, తరచుగా "మంచి ఆరోగ్యం యొక్క బహుమతి"గా పరిగణించబడుతుంది, బాదంపప్పులో మెగ్నీషియం, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. బాదంపప్పు జింక్ యొక్క మూలం, ఇది పెరుగుదల, అభివృద్ధి మరియు రోగనిరోధక పనితీరు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న పోషకం. వాటిలో ప్రోటీన్ మరియు విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్ కూడా పుష్కలంగా ఉన్నాయి. గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడం మరియు టైప్ 2 డయాబెటిస్‌ను నిర్వహించడం వరకు ఒకరి ఆహారంలో బాదంపప్పులను చేర్చడం వల్ల కలిగే బహుళ ప్రయోజనాలను పరిశోధన స్థిరంగా హైలైట్ చేస్తుంది.

డిజిటల్ ఫస్ట్ ఇనిషియేటివ్‌కి నాయకత్వం వహిస్తోన్న కిమ్స్ హాస్పిటల్స్,

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రఖ్యాత కిమ్స్ హాస్పిటల్స్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ, కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్, రోగుల సంరక్షణను మెరుగుపరచడానికి 'డిజిటల్ ఫస్ట్' కార్యక్రమం " స్మార్ట్ వార్డులతో మెరుగైన రోగి భద్రత" (ఎన్హాన్స్‌డ్ పేషంట్ సేఫ్టీ విత్ స్మార్ట్ వార్డ్స్) ప్రోగ్రామ్‌తో సాంకేతికతను స్వీకరించింది. ఈ మార్గదర్శక చర్యలో భాగంగా 25% బెడ్‌లు ఇప్పుడు డోజీ యొక్క AI-ఆధారిత కాంటాక్ట్‌లెస్ రిమోట్ పేషెంట్ మానిటరింగ్ (RPM) మరియు ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ (EWS)తో అమర్చబడి ఉన్నాయి. ఈ కార్యక్రమం మెరుగైన రోగుల భద్రత మరియు సంరక్షణ ప్రమాణాల కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడంలో కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్ నిబద్ధతను ప్రదర్శిస్తుంది. 'డిజిటల్-ఫస్ట్' హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్ వైపు పరివర్తనాత్మక ప్రయాణంలో కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్, ముందంజలో ఉంది. కిమ్స్ హాస్పిటల్స్‌లోని అన్ని వార్డు బెడ్‌లు, 'స్మార్ట్ వార్డ్స్ ప్రోగ్రామ్' కార్యక్రమం కింద, రాబోయే 12 నెలల్లో కాంటాక్ట్‌లెస్ వైటల్స్ మానిటరింగ్ మరియు ముందస్తు హెచ్చరికల కోసం డోజీ యొక్క అధునాతన అంబులేటరీ పేషెంట్ పర్యవేక్షణను కలిగి ఉంటుంది.

జర్మనీలో రైతులు, రైల్వే కార్మికుల నిరసల హోరు



బెర్లిన్ : జర్మనీలో రైల్వే డ్రైవర్లు పెద్ద ఎత్తున సమ్మెకు దిగటంతో దేశ వ్యాప్తంగా రవాణా వ్యవస్థ అతలాకుత లమవుతున్నది. ఇది చాలా రోజులు కొనసాగేలా ఉందని భావిస్తున్నారు. ఈ పరిస్థితి డిసెంబరు నుంచి రైతులు చేస్తున్న నిరసన ప్రదర్శనలతో మరింతగా క్షీణించింది. అక్కడ రైతులు సైతం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రోడ్లను దిగ్బంధం చేస్తూ తమ నిరసన తెలుపుతున్నారు. జీడీఎల్ కార్మిక సంఘం సమ్మె చేయటంవల్ల చాలా రైళ్లు రద్దయ్యా యని, అందువలన ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవా లని డీబీ రైలు సంస్థ ఒక ప్రకటనలో కోరింది. ఈ సమ్మె పర్యవసానంగా 80శాతం రైలు ప్రయాణ సేవలు రద్దయ్యాయి. ఎల్లవేళలా ప్రయాణికుల తో కళకళలాడే బెర్లిన్, హామ్ బర్గ్‌తో సహా జర్మన్ నగరాల్లోని రైల్వే స్టేషన్లు ప్రయాణికులులేక వెలవెలబోయాయి.

కార్మికుల న్యాయమైన కోర్కెలను డిబి కంపెనీ పట్టించుకోకపోవటం వల్లనే సమ్మెకు పిలుపునివ్వవలసి వచ్చిందని జీడీఎల్ కార్మిక సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. పని గంట లను 38 నుంచి 35కు తగ్గించాలని, ద్రవ్యోల్బణంవల్ల పరిహారంగా ఇవ్వ నున్న 3000 యూరోలకు అదనంగా 555 యూరోలను ఇవ్వాలని జీడీఎల్ డిమాండ్ చేస్తోంది.

ఒకవైపు రైలు సమ్మె కొనసాగు తుండగా అక్కడి రైతాంగం వారం రోజులపాటు నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. జర్మన్ ప్రభుత్వం వ్యవ సాయ రంగానికి ఇస్తున్న డీజిల్ సబ్సిడీ, పన్ను రాయితీలను తగ్గించా లని చేసిన నిర్ణయంవల్ల తాము తీవ్రంగా నష్టపోతామని రైతాంగం భావిస్తోంది. వ్యవసాయ రంగానికి ఇస్తున్న రాయితీలను తగ్గించటానికి కారణం జర్మనీ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున నిధులను అందజేయ టమే. ఉక్రెయిన్ రష్యాపైన గెలవటం కోసం పశ్చిమ దేశాలు 100ల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు అంత మొత్తంలో నిధులను సరఫరా చేస్తున్న దేశాల్లో అమెరికా తరువాత స్థానం జర్మనీదే. యూరోపియన్ యూనియన్ దేశాలు ఉక్రెయిన్‌కు అందిస్తున్న సహాయంలో సగ భాగం ఒక్క జర్మనీ నుంచే వస్తోందని గత వారం జర్మన్ ఆర్థిక మంత్రి క్రిస్టియన్ లిండ్ నర్ ఇటీవల వ్యాఖ్యానించారు. అలా ఉక్రెయిన్‌కు జర్మనీ చేసిన సహాయం 23బిల్లియన్ డాలర్ల దాకా ఉందని కియల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద వరల్డ్ ఎకానమీ(ఐఎఫ్‌డబ్ల్యూ) అంచ నా వేసింది. పర్యవసానంగా ఆ దేశ చాన్స్‌లర్ స్కోల్జ్ ప్రజామోదం రేటు ఘోరంగా పడిపోయింది. జర్మనీ లో 64శాతం ప్రజలు స్కోల్జ్‌ని తన పదవి నుంచి వైదొలగాలని కోరుతున్నారు.

గిరిజన ప్రాంతాల్లోనూ ఓడిపోయాం..

- వారి పూర్తి మద్దతు మనకు దక్కలేదు...
- దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి
- పనుల కంటే ప్రచారంపై ఫోకస్ చేసుంటే గెలిచేవాళ్లం
- మహబూబాబాద్ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గిరిజనులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతోపాటు పోడు పట్టాల పంపిణీ, తండాలను పంచాయతీలుగా చేయటం తదితర అనేక కార్యక్రమాలను చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. అయినా ఆయా ప్రాంతాల్లో తమ పార్టీ ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కు దక్కలేదనీ, ఈ అంశంపై లోతుగా ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరముందని నొక్కి చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీ సన్నాహక సమావేశాల్లో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మహబూబాబాద్ ఎంపీ స్థానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలనుద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. గత పదేండ్ల కాలంలో ప్రజోపయోగకరమైన అనేక పనులను తమ ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే గెలిచేవాళ్లమని వ్యాఖ్యానించారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినా...ఏనాడూ ప్రజలను లైన్లలో నిలబెట్టలేదన్నారు. తాము జనం సౌకర్యమే చూశాం తప్ప రాజకీయ ప్రయోజనాలు, ప్రచారమూ ఆశించలేదని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ దాకా బీఆర్ఎస్‌కు బలమైన నాయకత్వముందని అన్నారు. ఇప్పుడు కూడా శాసనసభలో బలమైన ప్రతిపక్షంగా ఉన్నామని వివరించారు. అన్నింటికీ మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు తమ పార్టీకి ఉన్నారనీ, అందువల్ల ఎవరూ నిరుత్సాహ పడకుండా మునుపటి కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

నేడు భువనగిరిపై సమీక్ష

పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా భువనగిరి లోక్‌సభ స్థానంపై శుక్రవారం సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితోపాటు తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. మొదటిదఫాలో చేపట్టిన ఈ సమావేశాలు శుక్రవారంతో ముగియనున్నాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మూడు రోజులపాటు విరామమిచ్చి ఈ నెల 16న తిరిగి సమీక్షలు నిర్వహించనున్నారు.